
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మహబూబ్‌నగర్

శుక్రవారం 11, ఆగస్టు 2017, పేజీలు 20



అసహాయులకు చేయూతనివ్వడంలోనే..

ఆత్మ సంతృప్తి

- జోగిని వ్యవస్థను రూపుమాపాలి
- ప్రతి మహిళలో శక్తి
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్పీ రెమారాజేశ్వరి
- శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు అందజేత

వార్త 4లో



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రెమా రాజేశ్వరి

వార్త 11లో..

అన్నదాత మెడపై.. మిత్తీ కత్తి

రుణం కోసం అన్నదాత రణం చేస్తున్నాడు. బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాడు. సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఇంత వరకు బ్యాంకులు లోను ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నాడు. వారి నుంచి మిత్తికి డబ్బులు తీసుకుని పంటలు సాగు చేస్తున్నాడు. సకాలంలో రుణం ఇవ్వాలని ప్రభుత్వం ఊదరగొడుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. దాంతో అధిక మిత్తీలకు అప్పులు చేసి, కాలం కలిసిరాక నష్టాలపాలవుతున్నాడు. ఆర్‌బీఐ నిబంధనల మేరకే రుణాలిస్తున్నామని, వానాకాలం టార్గెట్లను సెప్టెంబర్ ఆఖరు వరకు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



- సకాలంలో అందని బ్యాంకు రుణాలు
- రుణ పంపిణీ లక్ష్యం రూ.1,399 కోట్లు.. ఇచ్చింది రూ.565 కోట్లు
- ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న వైనం
- రూ.3 నుంచి రూ.5 వరకు మిత్తీకి అప్పులు
- నిబంధనల ప్రకారమే ఇస్తున్నాం: లీడ్ బ్యాంక్





ధన్వాడ మండలంలో సాగు చేసిన ఆముదం పంట

రూ.4 వేల రుణం కోసం నెల నుంచి తిరుగుతున్నా



నాకు హన్వాడలోని రైతుసేవా సహకార సంఘంలో ఖాతా ఉన్నది. రుణమాఫీ కింద రూ.15 వేల మాఫీ వచ్చింది. నాలుగో విడత కింద రూ.4 వేలు మాఫీ అయితే, వాటి స్థానంలో కొత్తగా అంతమొత్తం అప్పిస్తారు. ఈ నాలుగువేల కోసం నెల రోజుల నుంచి తిరుగుతూనే ఉన్నా. అదేమంటే సీరియల్‌లో రావాలంటున్నారు. కొత్త రుణం ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. సాగు పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద రూ.3 వడ్డీకి అప్పు చేయాల్సి వచ్చింది.

-వెంకటయ్య, కంచిన్‌పల్లి, హన్వాడ మండలం

కేజీబీవీల.. ప్రక్షాళన



- గతేడాది తక్కువ ఫలితాలకు కారకులపై వేటు
- మహబూబ్‌నగర్, నవాబుపేట ప్రత్యేక అధికారుల బదిలీ
- ఒక సబ్జెక్టు టీచర్ తొలగింపు.. ఆరుగురికి మెమోలు జారీ
- వంద శాతం ఫలితాలే లక్ష్యంగా చర్యలు
- ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్

11

7

పాలమూరు ప్రాజెక్టులపై

చిన్నచూపా?

- కేసీఆర్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- ప్రాజెక్టుల పునరుజ్జీవానికి నిధులు కేటాయించాలి
- వనపర్తిలో ఒకరోజు నిరాహార దీక్ష



దీక్షలో కూర్చున్న చిన్నారెడ్డి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

బీసీల అభివృద్ధికి శాఖాపరంగా కృషి చేస్తున్నాం

● అత్యధికంగా గుడుంబా బధితులకు 193 యూనిట్లు ఇచ్చాం



సంక్షేమం (భగీరథకాలనీ)
జిల్లాలోని వెనుక బడిన కులాల ప్రజల అభివృద్ధికై బీసీ సంక్షేమ శాఖ కృషి చేస్తుందని, జిల్లాలో సారా రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో ఎక్సైజ్ శాఖ ద్వారా జరిపిన తనిఖీలలో వెలు గులోకి వచ్చిన గుడుంబ తయారి దారులు, విక్రయ దారులకు ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించే ందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలో 193 మందికి రూ. 2 లక్షలు నూటికి నూరు శాతం సబ్సిడీ రుణం ఇవ్వడం జరిగిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కె. వెంక టేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంట ర్వ్యూలో పలు అంశాలు ప్రస్థావించారు. వారి మాటల్లోనే...

బీసీ సంక్షేమానికి శాఖ పరంగా ఏ విధమైన సహకారం ఇస్తున్నారు.?

ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలు ఇచ్చి ఉపాధి పొందుటకు శాఖ తరపున సహకారం ఇస్తున్నాం.

గతేడాది రుణం కోసం దరఖాస్తు చేసుకొన్న వారికి మంజూరైన రుణం ఇవ్వలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు..? మీరేమంటారు.?

వాస్తవమే మొత్తం మండలాల వారిగా 805 మంది ఎంపిక చేసి ఎంపీడీఓలు ఎంపారు. అందులో 780 మంది బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వనైనది. అందులో 370 మందికి రూ. 26.29 లక్షలు సబ్సిడీ వారి ఖాతాలలో వేయడం జరిగింది. మిగిలిన వారికి సంబంధించిన సబ్సిడీ కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపాం. అది రాగానే నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి సబ్సిడీ పడుతుంది.

పట్టణ ప్రాంతం వారికి ఏ విధంగా రుణాలు ఇస్తున్నారు.?

అభ్యుదయ మోజన పథకం పేరిట మున్సిపాలిటీలోని వారికి సబ్సిడీ రుణాలు ఇస్తున్నాం. పట్టణ మున్సిపాలిటీ అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల వివరాలు, బ్యాంక్ కాన్సెప్ట్ లెటర్ సమర్పించినవారికిఖాతాలో సబ్సిడీ డబ్బులుజమ చేస్తున్నాం.

సబ్సిడీ ఎంత ఉంటుంది ..?

సబ్సిడీ అనేది మూడు కాటగిరులుగా ఉన్నది. మొదట రూ. 1 లక్ష వరకు 80 శాతం లక్షపై నుంచి రూ. 2 లక్షల వరకు 70 శాతం, రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు 50 శాతం సబ్సిడి ఉంటుంది.

ఫెడరేషన్స్ ఎన్ని ఉన్నావి. వాటివివరాలు చేప్పగలరా.?

మొత్తం 11 ఫెడరేషన్స్ ఉన్నావి. అందులో రజక, నాయి బ్రాహమణ,వడ్డెర, సాగర(ఉప్పర) క్రిష్ణబలిజ,పుసల, వాల్మీకి, బోయ,బట్రాజు, విశ్వబ్రహ్మణ, శాలివాహాన/ కుమ్మరి, మేదరి, టుడ్డె తాపర్స్ ఉన్నాయి.

ఫెడరేషన్ రుణం పొందాలంటే ఏమేమి కావాలి..?

మొదటగా 15 మందితో సంఘం ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి సభ్యుడు రూ.165 కార్పొరేషన్ లో సభ్యత్వం పొందాలి. అనంతరం సంఘం పేరు బీసీ కార్పొరేషన్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అనంతరం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకొని బ్యాంక్ ఖాతా వివరాలు, కాన్సెప్ట్ లెటర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తుతో పాటుపొందుపర్చి ఇవ్వాలి. అప్పుడు టార్గెట్ ఉన్న మండలాలకే సబ్సిడి గ్రూప్‌ఖాతాలో జమ చేయబడుతుంది.

నిరుద్యోగులు కార్పొరేషన్ రుణాలకై రదఖాస్తులు చేసుకొని రెండేళ్లైన మంజూరు కాలేదని ఆరోపణలు ఉన్నాయి. మీరేంటారు.?

ఆన్ లైన్ లో దరఖాస్తులు అనేది లబ్ధిదారుడి మొదటి కర్తవ్యం. బ్యాంక్ లింక్‌డ్ స్కీం కాబట్టి బ్యాంక్ నుంచి కాన్సెప్ట్ లెటర్ తీసుకొని ఎంపీడీఓ కార్యాలయం ద్వారా మా శాఖకు వారి వివరాలతో ప్రపోజల్ రావాలి. అలరాని వాటికి మేము ఎం చేయలేము. వచ్చిన వాటికి సబ్సిడీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నాం.

ఎంత మందికి రుణాలు ఇచ్చారు.?

2015 -16కు గాను 18 యూనిట్ల మంజూరు ఐన నాటికి గాను 11 యూనిట్లకు రూ. 126 లక్షలు వారి బ్యాంక్ ఖాతాలలో సబ్సిడీ జమ చేయడం జరిగింది.

సబ్సిడీ రుణం బ్యాంక్ రుణం ఎంత ఉంటుంది.?

సంఘంలోని ప్రతి సభ్యుడికి రూ.2 లక్షల చొప్పున రుణం మంజూరు చేయబడుతుంది. అందులో రూ. 1లక్ష బ్యాంక్‌లోనే రూ. లక్ష సబ్సిడీ ఉంటుంది. శాఖ తరపున గ్రూప్ సభ్యులను బట్టి సబ్సిడీ రుణం బ్యాంక్‌లో జమ చేస్తాం.

ప్రస్తుతం 2017-18గాను దరఖాస్తులు తీసుకుంటున్నారా.?

ఈఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా ఎలాంటి టార్గెట్ రాలేదు. దరఖాస్తు తీసుకోవడం లేదు. టార్గెట్ రాగానే దరఖాస్తులు తీసుకుంటాం.


బోర్లు వేసి అలసిపోయి...

● ఆలోచనకు పదునుపెట్టి ● వ్యవసాయంలో రాణిస్తున్న ఓ యువకుడు



గేదెలకు పెంచిన పశుగ్రాసం

నవాబ్‌పేట: కరువు జిల్లా పాలమూరులో నీటి కొరత కారణంగా రైతులు మెట్ట పంటలపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. ముఖ్యంగా నవాబ్‌పేట మండలానికి ఎలాంటి తాగునీటి వనరులు లేక పోవడంతో ఈప్రాంత రైతుల జీవనం అధ్వానమని చెప్పవచ్చు. ఉన్న కొద్ది పొలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి బోర్లు వేసిన నీరురావడం గగణమే. అయితే అప్పులు చేసిన రైతులు పంట విరామం ప్రకటించి పట్నాలకు వలసెల్లిపోయి అప్పులు తీర్చుకుంటున్నారు. కాని ఓ రైతు స్థానికంగా ఉండి తాను బ్రతుకుతూ అప్పులు తీర్చుకుంటున్నాడు. మండల పరిధిలోని యన్మనగండ్లకు చెందిన కుమ్మరి శివకుమార్ అనే యువ రైతు తనకున్న మూడెకరాల వ్యవసాయ పొ లంలో బోరు వేసుకొని నీరు పడితే వరి సాగు చేసు కుందామని తోటి రైతుల మాదిరిగా గర్వంగా జీవిద్దా మనుకున్నాడు. అనుకున్నదే తడవుగా ఒకటిక కాదు రెండు కాదు ఏకంగా 2009 నుంచి ఇప్పటి వరకు సుమారు 10బోర్లు వేశాడు. వాటిలోంచి చుక్క నీరు రాక



బోరునీటిని బావిలో నిల్వ చేస్తున్న దృశ్యం

పోవడంతో సుమారు రూ. 3 లక్షలు అప్పు మిగిలి పోయింది. దీంతో ఏం చేయాలో తోచక అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆలోచనలో పడ్డాడు. అయితే మరో రూ. 30వేలు వెచ్చించి బోరు వేశాడు. దాంట్లో కొదిపాటి నీరురావడంతో నీటిని పొదుపుగా వాడుకో వాలని ఆలోచించి తన వ్యవసాయ పొలంలో పాడు బావిలోకి బోరు నీటిని వదిలి నిల్వ చేశాడు. నిల్వ చేసిన నీటిని పొదుపుగా వాడుకుంటూ పశు గ్రాసం పెంచి పశు సంపదను అభివృద్ధి చేస్తున్నాడు. గేదెల ద్వారా నిత్యం రూ. 300ల నుంచి రూ. 400ల వరకు పాలు



గేదెలను మేపుతున్న శివకుమార్

విక్రయించి ఆదాయం సమకూర్చుకుంటు న్నట్లు రైతు శివకుమార్‌తెలిపారు. బోర్లపై ఆశపడి అప్పులు చేసేకంటే రైతులు పశు సంపదను పెంచు కోవాలని శివకుమార్ తోటి రైతులకు చెబుతున్నాడు.

● పశు సంపదను పెంచుకోవాలి :శివకుమార్



రైతులు ఇద్దడి ముబ్బడిగా అప్పులు చేసి బోర్లు వేయొద్దు. అ లాగే ఉన్ననీటిని పొదుపుగా వా డుకోని పశు సంపదను అభివృద్ధి చేసుకుంటే ఓ కుటుంబానికి ఏడాది పొడవు ను ఉపాధి దొరుకుతుంది.

నిత్యపూజలందుకుంటున్న శివాంజనేయస్వామి

● ఐదు వందల ఏళ్ల నాటి దేవాలయం



ఆంజనేయస్వామి ఆలయం




శివాలయం

నవాబ్‌పేట: మండలపరిధిలోని ఇప్పటూర్ గ్రామంలో వెలసిన శివాంజనేయస్వామి దేవాలయాలు భక్తుల చేత నిత్య పూజలందుకుంటున్నాయి. గ్రామ రక్షణ కోసం అప్పటి సంస్థానాధిశులు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రక్షణ కోసం శివాంజనేయస్వామి దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. గతంలో చిన్నగుడికే పరిమితమైన ఈ ఆలయాన్ని కాల క్రమేణ భక్తులు, గ్రామస్థులు, దాతల సహకారంతో అభివృద్ధికి నోచుకున్నాయి. ప్రతి ఏడాది మహా పర్వదినం శివరాత్రి సందర్భంగా ఈ ఆలయాల ప్రాంగణంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. రానురాను ఈ ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయి.

● ఒకే చోట శివ ఆంజనేయస్వామి దేవాలయాలు :

గ్రామాల్లో శివాంజనేయస్వామి ఆలయాలు ఒకే చోట ఉండడం చాలా అరుదు. ఈ గ్రామంలో మాత్రం శివాంజనేయస్వామి దేవాయాలు ఒకే చోట ఉండడంతో భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. మహోత్సవాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు భారీగా తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొంటారు.

● 500ల ఏళ్ల నాటి చరిత్ర ఉంది : పూజారి వెంకటాచారి ఇప్పటూర్



గ్రామంలో వెలసిన శివాం జనేయ స్వామి దేవాల యాలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. గ్రామంలో రెండు ఆలయాలు ఒకే చోట ఉండడంతో ప్రతిరోజు మహిళలు ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు .అలాగే ఈ దేవాలయాలకు మండలంలోని వివిధ ప్రాం తాల నుంచి తరలి వస్తుంటారు.

వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయాలి

● వీఆర్ఏల సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్



మిడ్జిల్: ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన వీఆర్ఏలను ప్రభు త్వం రెగ్యూలరైజ్ చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నప్పటికి ఏ మాత్రం చర్యలు చేపట్టడంలేదని వీఆర్ఏల సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని 2900 మంది వీఆర్ఏలను రెగ్యూలరైజ్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వివరించారు. జిల్లాల వారిగా ఉన్న వీఆర్ఎలను 30 శాతం

లీడర్ వాయిస్

ప్రమోషన్‌ను కల్పిస్తామని చెప్పినప్పటికి ఇప్పటివరకు అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. వ యస్సు ఎక్కువగా ఉండి 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి విద్యార్హతలు ఉన్నవారికి వెంటనే 30 శాతం ప్రమోషన్‌లో ఎంపీక చేసి ప్రమోషన్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు గ్రా మాలలోని విధు లు నిర్వహిస్తున్న వీఆర్ఎలకు పనిభారం తగ్గించాలని తెలిపారు. కొందరు గ్రామాలలోని వీఆర్ఎలను రెవెన్యూపరమైన పనులను కాకుండా కొందరు ప్రజాప్రతినిధులు వెట్టిచాకిరి చేయిస్తున్నారని అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకొవాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాం డ్ చేశారు.

అత్యాధునిక హంగులతో..

నూతన కలెక్టరేట్

- 20 ఎకరాల్లో ఏర్పాటు • రూ.38 కోట్ల నిధుల కేటాయింపు
- 4 చోట్ల స్థలాల పరిశీలన
- ప్రస్తుత భవనంలో ప్రసూతి కేంద్రం, చిల్డ్రన్ ్స ఆస్పత్రులు
- అభివృద్ధికి ఆటంకాలు సృష్టించొద్దు : ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్: ప్రజల సౌకర్యార్థం అత్యాధునిక హంగులతో కలెక్టర్ నూతన కార్యాలయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా కోసం నాలుగు చోట్ల స్థలాలను పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆర్డీఓ లక్ష్మినారాయణతో కలిసి గురువారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాల విభజన తరువాత కొత్త జిల్లాలకు కలెక్టర్ భవనాలను నిర్మిస్తున్నారని చెప్పారు. పాత జిల్లాల భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి, వాటికీ కొత్తవి నిర్మించనున్నారని వివరించారు. 20 ఎకరాల్లో కలెక్టరేట్‌ను నిర్మించనున్నారని, ఇందుకోసం ప్రభుత్వం రూ.38 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు. స్థల సేకరణ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. వీరన్నపేటలోని సర్వే 867లో 130 ఎకరాల స్థలాన్ని సేకరించామని, క్రిష్టియన్ పల్లిలో డబుల్ బెడ్‌రూంకు అనుకొని సర్వే నెంబర్ 523లో పది ఎకరాల స్థలం, పాల్‌కొండ వద్ద సర్వే నెంబర్ 279లో 20 ఎకరాలు, దివిటిపల్లి వద్ద మరికొంత స్థలాన్ని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో ప్రజలకు అనువైన స్థలంలో భవన నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ భవనం ఆవరణలోనే నూతన కార్యాలయాన్ని నిర్మించాలని అనుకున్నా అక్కడ స్థలం తక్కువగా ఉందని అన్నారు. ప్రస్తుత కలెక్టరేట్‌లో ప్రసూతి, చిల్డ్రన్ ఆస్పత్రులను నిర్మిస్తామని, వీటితో పాటు వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇళ్లులేని జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని, ఈ విషయం ఇప్పటికే కమిషనర్, కలెక్టర్‌తో చర్చించడం జరిగిందని అన్నారు.



కలెక్టరేట్ నూతన నమూనాను మీడియాకు చూపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

అభివృద్ధి చేయడానికే పాలమూరును ఎంచుకున్నా..

మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయాలని ఉద్యమ సమయంలోనే అనుకున్నానని, తెలంగాణ వచ్చిన వెంటనే సొంత జిల్లాను ఎంచుకొని పోటీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే అభివృద్ధి చేయాలంటే ఇన్ని కష్టాలు, బాధలు ఉంటాయని తెలియదన్నారు. ఎవరెన్ని ఆటుపోట్లు సృష్టించినా పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. అభివృద్ధిలో లాభపడేవారు కూడా విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. వర్షం పడితే న్యూటౌన్ లో ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయేవని, ఆడ పిల్లలు వరదల్లోనే తడుస్తు వెళ్లేవారని అవేవి కన్పించని నాయకులకు ఇప్పుడు అభివృద్ధిలో తప్పులు వెదుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 14 రోజులకోసారి తాగునీరు వచ్చినా, పార్కులు లేకున్నా, బైపాస్ పేరుతో టైంపాస్ చేసినా పట్టించుకోని నాయకులు ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రాజకీయ పరంగా, వ్యక్తిగతంగా కాకుండా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఎవరిచ్చినా పాలమూరు అభివృద్ధి కోసం తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న కేసీఆర్ పాలన

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



సమావేశంలో మాట్లాడుతున్న వర్ధం పర్వతాలు

నాగర్‌కర్నూల్ టౌన్: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందని సీపీఎం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఉద్యమ నాయకుడినని చెబుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధం పెడుతున్నారని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న వామపక్ష పార్టీలపై విషం కక్కుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో 30యాక్టు పెట్టి ప్రజా ఉద్యమాలను అణిచివేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బి.ఆంజనేయులు, మల్లేష్, లక్ష్మణ్, ఈశ్వర్, శంకర్‌నాయక్, శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

● విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి లాలయ్య

అచ్చంపేట అర్బన్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ అచ్చంపేటలో చేపట్టిన సమ్మె గురువారినికి 8వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు విద్యుత్ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి లాలయ్య సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేర్ కార్మికులు, మీటర్స్, రీడర్స్ కార్మికులు క్యాష్ రెవెన్యూ కార్మికులు దాదాపు 4 వేలకు మించలేదన్నారు. ఈఎఫ్, ఈఎస్సై సౌకర్యం కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి విద్యుత్ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సీఎం దృష్టికి తీసుకెళ్ళి రెగ్యులర్ అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు.

మిల్లు కార్మికుల సామూహిక సమ్మె



నిరాహార దీక్ష చేస్తున్న కార్మికులు

కల్వకుర్తి రూరల్: సూర్యలత స్పిన్నింగ్ మిల్ కార్మికులు తమ పర్మనెంట్ వేతనాలు, గ్రాట్యూటీ, ఓటీ పెంచాలని గత 30 రోజులుగా రిలే నిరహార దీక్ష చేస్తున్నా యాజమాన్యం స్పందించక పోవటంతో మిల్లులో పనిచేస్తున్న 600 మంది కార్మికులు బుధవారం అర్ధరాత్రి నుంచి సామూహిక సమ్మె చేపట్టారు. దీంతో స్పిన్నింగ్ మిల్లులో ఉత్పత్తి నిలిచిపోయింది. కల్వకుర్తి మండలంలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్న కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని శాంతియుతంగా రిలే నిరహార దీక్ష చేట్టారు. కార్మికుల సామూహిక సమ్మె తోనైనా యాజమాన్యం తన వైఖరి మార్చుకుని కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని, లేనిచో విధుల బహిష్కరణ కొనసాగిస్తామని మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు సూర్యప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్ మాట్లాడుతు కార్మికుల న్యాయమైన 12 డిమాండ్‌లను యాజమాన్యం ముందుంచామని వాటిలో 1, 2, డిమాండ్‌లను మాత్రమే తీరుస్తామని యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వటంతో యాజమాన్యానికి నోటీసు ఇచ్చి 100 శాతం కార్మికుల సమ్మె చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను సాధించుకునేంత వరకు ఈ పోరాటం తప్పదని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, వెంకటయ్య, సురెందర్, సింహాచలం, శ్రీను, బాషా, సాయికుమార్, వెంకటమ్మ, సాజీ, మల్లిక, జయమ్మ, అరుణ, స్కైలాబ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు దిక్కేది...?

● నర్సరీల్లోనే పెరిగి పెద్దవుతున్న మొక్కలు

● వర్షాలు కురవకపోవడమే కారణం

అచ్చంపేట: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి వరణుడు బ్రేకులు వేస్తున్నాడు. గత మూడేళ్లుగా ప్రతి ఏడాది జూలై మాసంలో చేపడుతున్న హరితహారం ఆరంభ శూరత్వంగానే మిగులుతుంది. గత రెండు విడతలుగా హరితహారంలో నాటిన మొక్కలు అంతరించి పోయాయే తప్పా వాటిని సంరక్షించిన దాఖలాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అక్కడక్కడా హరితహార మొక్కలు దర్శణమిస్తున్నాయి. జిల్లాలో ఈ ఏడాది కోటి 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్ణయించుకొని జూన్ 12న మంత్రులు, అధికారులు పెద్ద ఎత్తున హరితహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆగస్టు రాగానే వరణుడు మొహం చాటేయడంతో ఈ కార్యక్రమాన్ని ఆపేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 49.48 లక్షల మొక్కలను నాటినట్లు డీఎఫ్ఓ జోజి పేర్కొన్నారు. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 72 నర్సరీలు, డ్వామా ఆధ్వర్యంలో 20 నర్సరీలలో మొక్కలను పెంచుతున్నారు.

గతేడాదిలాగే వర్షాలు అనుకూలించకపోతే...?

ఇప్పటి వరకు జిల్లాలో 49 లక్షల 48 వేల మొక్కలు నాటినట్లు అధికారుల చెబుతున్నారు. కానీ మొక్కలు నాటి దాదాపు 15 రోజులు గడుస్తున్నా నేటికి వర్షాలు కురవక పోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నా యి. ప్రధానంగా రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను పట్టించుకునేవారు కరువవడంతో అవి పూర్తిగా ఎండిపోతున్నాయి. ఈ ఏడాది కూడా ఇలాగే ఉంటే మొక్కలను సంరక్షించుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి నాటిన ప్రతి మొక్కను బతికించుకోవాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.



నర్సరీలోనే పెరిగి పెద్దవైన మొక్కలు

జియో ట్యాగింగ్ జరిగేనా...?

ఈ ఏడాది నాటిన ప్రతి మొక్కను భౌగోళిక అక్షాంశ, రేఖాంశాల నమోదు (జియో ట్యాగింగ్) చేపడతామని ప్రభుత్వం చెబుతూ వస్తుంది. కానీ ఇప్పటి వరకు నాటిన మొక్కలను కాపాడుకునే పరిస్థితిలో ఆయా శాఖలు ఉన్నట్లు కనిపించడం లేదు. దీంతో జియో ట్యాగింగ్ ఎలా పూర్తవుతుందోనన్న సందేహం నెలకొంది.

నర్సరీల్లోనే పెరిగి పెద్దవుతున్న మొక్కలు

మొదటి విడతలో నర్సరీల్లో పెంచిన మొక్కలు నేటికి నర్సరీల నుంచి తరలించకపోవడంతో అవి గత మూడేళ్లుగా నర్సరీల్లోనే పెరిగి పెద్దవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు మాత్రం పెరిగి పెద్దవుతున్న మొక్కలను అక్కడ నుంచి తొలగించి మరో చోట పెద్ద కవర్లలలో ఏర్పాటు చేస్తూ వాటిని కాపాడుతున్నారు. ఈజీఎస్ ద్వారా పెంచుతున్న నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి.

భగీరథ పనుల్లో ధ్వంసమవుతున్న మొక్కలు

మొదటి, రెండో విడతల్లో రోడ్లకిరువైపుల హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కానీ మిషన్ భగీరథ పైప్‌లైన్ల వేసేందుకు తీస్తున్న కాల్వల్లో అడ్డుగా ఉన్నందున మొక్కలను తొలగిస్తూ పైప్‌లైన్‌లు వేస్తున్నారు. అంతేకాకుండా విద్యుత్ లైన్‌ల వెంట ఏపుగా పెరిగే మొక్కలను నాటడం వలన భవిష్యత్తులో విద్యుత్‌తీగలకు తగలకుండా విద్యుత్‌శాఖ వారు చెట్లను నరుకుతారనే ఆలోచన నాటే ముందు లేకపోవడం గమనార్హం.



నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి

హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకునే బాధ్యత అందరిపై ఉంది. జిల్లాలో కోటి 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు 49.48 లక్షల మొక్కలను నాటడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా ఉంటే అందరి భాగస్వామ్యంతో లక్ష్యాన్ని ఛేదిస్తాం.

జోజి, డీఎఫ్ఓ



ప్రతి మొక్కనూ సంరక్షించాలి

మనం ఎన్ని మొక్కలు నాటామన్నది ముఖ్యం కాదు. ఎన్ని మొక్కలను సంరక్షించామన్నదే ముఖ్యం. మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకునేందుకు ట్రీగార్డులను ఏర్పాటు చేశాం.

- మాతృభూమి సంస్థ నిర్వాహకులు రమాకాంత్

చిన్న తప్పు...పెద్ద నష్టం

● అలుగు పారిన ఎనుకుంట రిజర్వాయర్

● నీట మునిగిన 60 ఎకరాల వరిచేళ్లు

కొత్తకోట: భీమాలో అంతర్భాగమైన రంగ సముద్రానికి సాగునీరు అందించడం కోసం అమడబాకుల గ్రామ శివారులోని ఎనుకుంట రిజర్వాయర్ నిర్మించారు. రామన్ పాడు ప్రాజెక్టు నుంచి భీమా పేజ్ 1 లిఫ్టుతో ఎనుకుంటను నింపి కాలువ ద్వారా రంగసముద్రం నింపాలి. కాని రిజర్వాయర్ నుంచి కాలువకు నీటిని వదిలే గేట్ల పని తీరును ముందే పరిశీలించకపోవడంతో వారం రోజులుగా లిఫ్ట్ ద్వారా వస్తున్న నీరు ఎక్కువై అలుగు పారింది. దీంతో అలుగు సమీపంలో ఉన్న 60 ఎకరాల వరి చేళ్లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. మరికొన్ని చేలు నీట మునిగి దెబ్బతిన్నాయి. ఎత్తిపోతలు ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా గేట్లు సిద్ధం చేసుకోకపోవడం అధికారుల బాధ్యతారహిత్యాన్ని తెలియజేస్తుంది. బీమా ప్రధాన కాలువ గేట్లు బంద్ చేసినా, లేదా ఎనకుంట కాలువ గేట్లు తెరిచినా ఈ పరిస్థితి ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట లేసుకుంటే నీటి పాలు అయ్యాయని రైతులు లబోదిబోమంటున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాజేందర్‌గౌడు వరి చేలును సందర్శించారు. అలాగే బీజేపీ, సీపీఎం నాయకులు వెంకట్‌రెడ్డి, దాసరి సురేష్, మండ్ల రాజు,నిక్సన్‌లు కూడా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆనాడే ప్రశ్నించిన రైతులు

రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కట్ట చివరన అలుగు నిర్మిస్తుంటే కాలువ లేకుండా అలుగు ఎందుకు నిర్మిస్తున్నారని రైతులు ప్రశ్నించారు. పేరుకు మాత్రమే అలుగు నిర్మిస్తున్నామని, వచ్చిన నీరు ముందుకు పొందంటూ అధికారులు రైతులను తప్పుదోవ పట్టించారు. అధికారుల ముందు చూపు కొరవడడంతో 60 ఎకరాల్లో వరి పంట నీటి పాలైంది.



నీట మునిగిన వరి పంట

అధికారుల నిర్లక్ష్యమే కారణం



వరి చేలు నీటిలో కొట్టుకపోవడానికి అధి కారుల నిర్లక్ష్యమే కారణం. అలుగు నిర్మిస్తున్నపుడే కాలువ లేకుండ అలుగు ఏలా నిర్మిస్తారనీ ప్రశ్నిస్తే అలుగు పొంటి నీరు రాదన్నారు. ఇప్పుడోమో నెల రోజుల చేళ్ళు పనికి రాకుండ పోయావి.

- సత్యమ్మ రైతు, వడ్డెవాట

నష్ట పరిహారం ఇప్పించాలి



ఆధారంగా ఉన్న వరి చేను నీటి పాలు అయింది. పంట కొసం వేలకు వేలు అప్పులు చేశాం. కానీ అధికారుల పని తీరుకు పంట లేదు, పెటుబడి లేదు. అప్పులే మిగిలాయి. నష్టపరిహారం ఇప్పించాలి.

- బాలరాజుగౌడు రైతు, వడ్డెవాట

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు మార్చాల విద్యార్థులు ఎంపిక

కల్వకుర్తి రూరల్: హైదరాబాద్‌లో ఈ నెల 12 13 వ తేదిల్లో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ త్రోబాల్ పోటీలకు మార్చాల విద్యార్థులు ఎంపికయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం వివేకానంద మాట్లాడుతు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్చాల సర్పంచ్ కృష్ణయ్య, ఎస్ఎంసీ చైర్మన్ డి.ఎల్లమ్మ, పీఈటీ రవికుమార్‌గౌడ్ తదితరులున్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

నాగర్‌కర్నూల్ టౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టే విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థులు, విద్యా సంస్థల యాజమాన్యం సహకరించి జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ తాలూకా ఇన్ చార్జి వై.లాలు మాదిగ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్సీవర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ 23 ఏళ్ళుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలలో చలనం లేదని, అంచలంచేలుగా ఉద్యమాలతోనే వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ సాధ్యమని, అందులో భాగంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ముఖ్యం

గండీడ్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిం చాలని మహ్మదాబాద్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్X ఎం అంజిలయ్యగౌడ్ అన్నారు. గురువారం విద్యార్థులు కరాటేలో పాల్గొని వారి ప్రతిభను చాటినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ కరాటేతో ఆత్మరక్షణ పెంపొం దించుకోవచ్చున్నారు. పీడీ హన్మంతు గౌడ్, ఉపా ధ్యాయులు రాంరెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

23న సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్‌రూరల్:మహబూబ్‌నగర్ రూరల్, అర్బX మం డల సర్వసభ్య సమావేశం ఈ నెల 23న నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీఓ మొగులప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని సూచించారు.

పాఠశాలను దత్తత తీసుకుంటా

గండీడ్:జూలపల్లి ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని ఆ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని జూలపల్లి మాజీ సర్పంచX ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు బెల్టులు, టైలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరి రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో పాఠశాలలోని పేద విద్యార్థులకంతా నా వంతు ఆర్థిక సహాయం అందించడమే ప్రధాన ధ్యేయమని అన్నారు. ఎంఈఓ వెంకటయ్య, హెచX ఎం నర్సింహ్మాచారి, ఉపసర్పంచు గోవర్ధనX, పాఠశాల చైర్మెనX భాగ్యలక్ష్మి, రిటైర్డ్ హెచX ఎం కృష్ణారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ నారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాం బాబు, మల్లేష్, తిరుపతమ్మ లతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు హమాలీలుగా అయిన వేళ


బియ్యాన్ని డీసీఎంలోంచి దించుతున్న ఉపాధ్యాయులు

గండీడ్:ఉపాధ్యాయులే హామాలీలుగా అయ్యి బియ్యం బస్తాలను దించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వెన్నచెడ్ పాఠశాలకు మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని దించేందుకు సమయానికి హమాలీలు లేకపోవడంతో ఉపాధ్యాయులు బాల్ రాజ్‌గౌడ్, సంజీవరెడ్డిలు హమాలీలుగా మారి పాఠశాలలో బియ్యం బస్తాలను దించారు. దీంతో పాఠశాల విద్యార్థుల కోసం ఇలాంటి పని చేయాల్సి వచ్చిందని వారు అన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక హెచX ఎంకు మెమోలు జారీ

గండీడ్:సమయపాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయురాలికి మెమోలు జారీ చేసినట్లు మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని ముకర్లబాద్ పాఠశాలలో పనిచేస్తున్న హెచX ఎం వెంకటమ్మ, ఉపాధ్యాయురాలు విమలకుమారి, లింగయ్యపల్లి తండా పాఠశాల ఉపాధ్యాయురాలు వసంతలు సమయపాలన పాటించకుండా పాఠశాలకు ఆలస్యమైనందుకు వీరికి మెమోలు జారీ చేయడం జరిగిందని ఎంఈఓ వెంకటయ్య తెలిపారు.

హత్యకేసులో నిందితుని రిమాండ్

గండీడ్:హత్యకేసులో నిందితుని రిమాండ్ చేసినట్లు ఎస్సై సత్య నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 2016, 9వ నెలలో గండీడ్ మండల కేంద్రంలో కోస్గి మండలం చంద్రవంచకు చెందిన గార్లనాగరాజు హత్యకు గురయ్యాడు. ఈ హత్యను ఛేదించగా దౌల్తాబాద్ మండలం బిచ్చాల్ గ్రామానికి చెందిన రమేష్ అనే యువకునితో పాటు మరో ఇద్దరు హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో గతంలో ఇద్దరిని రిమాండ్‌కు తరలించగా, రమేష్ పరారిలో ఉన్నాడు. రమేష్‌ను బుధవారం పట్టుకొని సీఐ రామకృష్ణ ముందు హాజరుపరుచగా గురువారం ఆయనను రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

డివిజనX కార్యాలయాలు మహబూబ్‌నగర్‌కు కేటాయించండి

గండీడ్: గండీడ్ మండలానికి చెందిన విద్యుతX డివిజనX కార్యాలయాలు మహబూబ్‌నగర్‌లోనే ఉండాలని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహనX రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మహబూబ్‌నగర్ సీఎండి రఘుమారెడ్డితో ఫోనX లో మాట్లాడి సబ్ డివిజనX కోస్గి, డివిజనX నారాయణపేటలో ఉన్న కార్యాలయాలను మహబూబ్‌నగర్‌లోనే ఉంచాలని కోరారు. దీంతో సీఎండీ సానుకూలంగా స్పందించి మహబూబ్‌నగర్‌కు కేటాయించేలా కృషి చేస్తామని తెలిపారు.

వ్యక్తి రిమాండ్

హన్వాడ: సల్లోనిపల్లి వీఆర్‌ఓపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం అదే గ్రామానికి చెందిన దస్తయ్య అనే వ్యక్తి విదుల్లో ఉన్న వీఆర్‌ఓపై దాడి చేయడంతో తహసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

హన్వాడ:జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసున్న వారందరికి పంపిణి చేశారు. అంగనX వాడీ పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో ఏఎనX ఎంలు, అంగనX వాడీ కార్య కర్తలు, ఆశా వర్కర్లు పాల్గొని మాత్రలను పంపిణీ చేశారు.

అసహాయకులకు చేయూతనివ్వడంలోనే ఆత్మసంతృప్తి

- జోగినీ వ్యవస్థ రూపుమాయాలి
- స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ
- ఎస్పీ రెమారాజేశ్వరి


కుట్టుమిషన్లు అందుకున్న మహిళలతో ఎస్పీ

మహబూబ్‌నగర్ క్రైం:సమాజంలోని అసహాయకులకు చేయూత ఇవ్వడంలోనే ఆత్మ సంతృప్తి కలుగు తుందని జిల్లా ఎస్పీ రెమారాజేశ్వరి అన్నారు. ప్రతి మహిళలో శక్తి ఉంటుందని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే సమాజంలో ముందు వరుసలో నిలుస్తారని పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో జోగినీలకు కుట్టు మిషన్లను పంపిణి చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 20 మందిజోగిని మహిళలకు 4 నెలల పాటు శాఖ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి కుట్టు మిషన్లను పంపిణిచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జోగినీ వ్యవస్థ రూపుమాయాలని పిలుపునిచ్చారు.వచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సమాజంలో కొంత మంది జోగినీలను ఇబ్బందుకకలు గురి చేశారని ఆవ్యవస్థ నుంచి ప్రతిఒక్కరు బయటకు రావాలన్నారు. వారి జీవనస్థితి గతులను మార్చాలన్న ఉద్దేశ్యంతోశిక్షణ ఇవ్వడం జరిగిందని కుట్టుమిషన్ల ద్వారా కొంత వరకు మార్పు తీసుకురావచ్చాన్నారు. మార్పు తేవాలంటే ఒక వ్యక్తి సాధ్యం కాదని సమాజంలో ప్రతిఒక్కరు కృషి చేసిన్నప్పుడే మార్పు సాధ్యమవుతుందన్నారు. తాను స్వయంగా జోగినీ మహిళల గుడిసెలకు వెళ్లి దీనమైన స్థితిని గమణించాలని చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న వారికి నా వంతు సహాయం అందించేందుకు పని చేశా నని ఇందులో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పోలీస్ అధికా రులు, దాతలు, ఎంతో శ్రద్ధ కనబర్చారని వారందరిని అభినందించారు. జన శిక్షణ సంస్థ నాలుగు నెలల పాటు కుట్టు పనిలోశిక్షణ అందించారని పేర్కొ న్నారు. శిక్షణ కాలంలో శ్రద్ధ కనబర్చిన వారికి కుట్టుమిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పేదరికంలో ఉన్నవారికి సహాయం అందించే గొప్పమనస్సు ఉన్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. జోగిని నివారణ కమిటి అధ్యక్షురాలు ఆజమ్మ మాట్లాడుతూ ఒం టరి మహిళల పేరిట తమకు సహాయం అందిస్తు న్నారని తమకు సహాయ సహకారాలు అందిస్తే ఆర్థికంగా ఎదిగి జోగిని వృత్తిలోకి వెళ్లరని గుర్తు చేశారు. జోగిని వృత్తిలో ఉన్నవారికి బయటి ప్రపంచ గురించి తెలియదని మొదటి సారి బయటకువచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఫామ్స్ డైరెక్టర్ రామేశ్వర్‌రెడ్డి, జన శిక్షణ సంస్థ డైరెక్టర్ సుబ్బారెడ్డి, డీ ఎస్పీభాస్కర్, ఇనX స్పెక్టర్లు వీరేష్, దిలిప్, ఎస్సైలు శ్రీనివాస్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

- ఎంపీపీ సావిత్రి వెంకటేష్‌యాదవ్
- జమిస్తాపూర్‌లో ఉచిత దుస్తుల పంపిణీ


దుస్థులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సావిత్రి, వెంకటేష్ యాదవ్

మహబూబ్‌నగర్ రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల ఎంపీపీ సావిత్రి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని జమిస్తాపూర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రెండు జతల ఉచిత దుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎంపీపీ సావిత్రి వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకొని గ్రామానికి, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పేదలను దృష్టిలో పెట్టుకొని కెజీ టూ పీజీ తాలుకకు రెండు గురుకులాలు అమలు పరిచిందని అన్నారు. గురుకుల హాస్టల్ సీట్లు తెచ్చుకోవాలని తెలిపారు. హెచX ఎం శ్రీనివాసురెడ్డి, సర్పంచX బాలమణి, ఎస్ఎంసీ ప్రకాశX, మండల నాయకులు వెంకటేష్, మొగులయ్యగౌడ్, బి.రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాస్త ఊరట


పచ్చగా మారిన మొక్కజొన్న పంట

హన్వాడ: మండలంలో బుధవారం రాత్రి కురిసిన చిరుజల్లులతో పంటలకు కాస్త ఊరట కలిగింది. జొన్న, మొక్కజొన్న, కంది, పత్తి, తదితర పంటలు వర్షాలు లేకపోవడంతో ఎండిపోయే స్థితికి చేరుకున్న తరుణంలో చిరుజల్లులు కురిసాయి. దీంతో పంటలన్ని పచ్చగా మారాయి. మూడు నాలుగు రోజుల వరకే ఇవి పచ్చగా ఉండే పరిస్థితి నెలకొంది. భారీ వర్షం కురిస్తేనే పంటలన్ని దిగుబడికి వస్తాయి. ఆగస్టులో గత సంవత్సరం భారీ వర్షాలు కురిసాయి. ఈ సంవత్సరం కూడా భారీ వర్షాలు కురుస్తాయనే ఆశతో అన్నదాతలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మరో పక్క వరుణదేవుడు కరుణించాలని భజనలు, జలాభిషేకాలు చేస్తూనే ఉన్నారు. గురువారం రాత్రికి కూడా ఓ మోస్తారు వర్షమైనా కురిస్తే అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతుంది.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గండీడ్:అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. గురు వారం గోవిందుపల్లి వాగు నుంచి (ఏపీ 28 డీకే 0595) నెంబర్‌గల ట్రాక్టర్‌లో అక్ర మంగా ఇసుక తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుతX శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుతX ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

బోరుమోటరు ప్రారంభం

రాజాపూర్: మండల కేంద్రంలోని నాల్గవ వార్డులో రంగారెడ్డిగూడకు చెందిన యువ నాయకుడు జానంపల్లి అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బోరుమోటార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి రమణ, లింగం ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కోడ్గల్ విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జడ్చర్ల: రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలకు జడ్చర్ల మండలం కోడ్గల్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినీ మహేశ్వరీ ఎంపికయ్యిందని ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవీ తెలిపారు. ఈ నెల 2న మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారని, ఈ పోటీలలో అండర్-14 విభాగంలో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి సాధించిందని వివరించారు. ఈ నెల 11, 12తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ మహేశ్వరీని ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవీ, పీఈటీ శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు అశోక్, గోవర్ధన్‌గౌడ్, సత్యనారాయణలు అభినందించారు.



వెంకటరమణ:	దర్శకుడు
దేవి :	గౌతమ్‌నంద
రాఘవేంద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	ఫిదా

నులిపురుగుల మాత్రల పంపిణీ

జడ్చర్ల: నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని గంగాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్యకార్యకర్తల ఆధ్వర్యంలో 1నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలలో 5 నుంచి 19 సంవత్సరాల వయస్సున విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలో నులిపురుగుల మాత్రలను మింగించారు. మండలంలోని ఆలూరు జడ్పీహెచ్‌ఎస్‌లోని విద్యార్థులకు ఆరోగ్యకార్యకర్త శ్రీదేవీ ఆధ్వర్యంలో మాత్రలను పంపిణీ చేశారు. పట్టణంలోని నిమ్మబావిగడ్డ, శ్రీరాంనగర్, తదితర ప్రాంతాలలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యకార్యకర్త మంజుల ఆధ్వర్యంలో మాత్రలను మింగించారు. పట్టణంలోని దయానంద విద్యామందిరంలో



ఆలూరులో నులిపురుగుల మాత్రలు మింగిస్తున్న ఆరోగ్యకార్యకర్త

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలను మింగించారు. మండలంలోని కోడ్గల్ గ్రామపంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మండల కోఆప్షన్ సభ్యులు ఇమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ మంజుభార్గవి పర్యవేక్షించారు.

● ఇంటర్వ్యూ

నిరుపేదలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్

● విద్యుత్‌శాఖ జడ్చర్ల ఏడీఈ థౌర్యానాయక్



జడ్చర్ల: నిరుపేదలకు రూ. 125కే విద్యుత్ కనెక్షన్ తీసుకునే సౌకర్యం కేంద్ర ప్రభుత్వం కల్పించిందని విద్యుత్‌శాఖ జడ్చర్ల ఏడీఈ థౌర్యానాయక్ తెలిపారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వెల్లడించారు.

రూ.125 రూపాయలకే విద్యుత్ కనెక్షన్ పొందడానికి అర్హత ఏంటి.?

విద్యుత్‌శాఖలో రూ.125కే విద్యుత్ కనెక్షన్ పొందే సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. బీపీఎల్(తెల్లరేషన్‌కార్డుదారులు) ప్రజలు విద్యుత్ వినియోగదారుల కేంద్రంలో లేదా సెక్షన్ కార్యాలయంలో 125 రూపాయలు చెల్లించి, వివరాలను నమోదు చేయాలి.

నగదు రూపంలోనా, డీడీ రూపంలో చెల్లించాలా.?

విద్యుత్ వినియోగదారుల కేంద్రంలో లేదా సెక్షన్ కార్యాలయంలో 125 రూపాయలు నగదు చెల్లించవచ్చు. డీడీ రూపంలో చెల్లించినా తీసుకుంటాం.

నమోదు చేయించుకున్న వారికి ఎప్పుడు అందిస్తారు.?

నమోదు చేయించుకున్న వారి జాబితా ప్రకారం అందిస్తాం. విద్యుత్ మీటరు, సర్వీస్‌వైరు, ఎస్ఎంసీ బోర్డుతో పాటు ఎల్ఈడీ బల్బును బిగించి, విద్యుత్ కనెక్షన్ ఇస్తాము.

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్



జడ్చర్లలో కళాశాలల బంద్‌లో ఏబీవీపీ నాయకులు

జడ్చర్ల: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో బహిష్కరించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కళాశాలల బంద్ నిర్వహించినట్లు జిల్లా కోకన్వీనర్ శ్రీనాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులపై పోలీసులు దాడులు చేయడం, అక్రమకేసులను నమోదు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకై న్యాయమైన డిమాండ్‌ల సాధనలో భాగంగా సమాజిక, నైతిక హక్కుగా నిరసన తెలిపితే, వారిపై అకారణంగా లాఠీచార్జీ చేయడంతో పాటు అక్రమ కేసులు బనాయించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. పెండింగ్‌లో ఉన్న 1700 కోట్ల ఫీజుబకాయిలను వెంటనే విడుదల చేయాలని, టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌గా ఉన్న గంటచక్రపాణిని తొలగించాలని, ప్రభుత్వ వసతిగృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, ప్రవీణ్, భాగ్యరాజ్, తేజ, వినోద్, హేమంత్, శివ, విక్కీ, రాజేశ్, గోవింద్, అఖిల్, రాజు, విజయ్, నవీన్, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మిడ్జిల్: మండలంలోని వస్పులలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు జవాహర్‌బాల ఆరోగ్యరక్ష పథకంలో బాగంగా గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని 185 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులను అందజేశారు. 8మంది విద్యార్థులను జిల్లా అస్పత్రికి రెఫర్ చేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు శశికాంత్, సిద్ధార్థ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, హెచ్‌ఎం సుధాకర్, వైద్య సిబ్బంది తబితా రాణి, పారిజాత, ఉపాధ్యాయులు రాంచెంద్రయ్య, రమేష్, నవనీత, వాసంతి, గోబ్ర్యా తదితరులున్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం పెద్దపీట

నవాబ్‌పేట: తెలంగాణ ప్రభుత్వం విద్యార్థి సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశలంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ టూ పీజీ అమల్లో భాగంగా ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బాలు, ఫాజిల్, ప్రకాష్, రాజు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల మూసివేత



కళాశాలను బైకాట్ ఏబీవీపీ నాయకులు

మిడ్జిల్: విద్యార్థులపీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపుతో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏబీవీపీ మండల అధ్యక్షుడు శ్రీశైలం ఆద్వర్యంలో బైకాట్ చేశారు. ప్రభుత్వ రూ. 4వేల కోట్ల పీజు రీయింబర్స్‌మెంట్, ఉ పాకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరేష్, శీరిష, అనిల్, రాజు, చందునాయక్, సంతోష్, హరికృష్ణ, రవీందర్, పాష, శివ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే నులిపురుగుల నివారణ

మిడ్జిల్: పరిశుభ్రతతోనే నులిపురుగులను నివారించవచ్చనీ, ప్రతి విద్యార్థి నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా వేసుకొవాలని వైస్ ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ పాండునాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికాంత్, ఉపసర్పంచ్ తిరుపతి, జి.హెచ్‌ఎం ఆరుణాదేవి, హెల్త్‌సూపర్‌వైజర్ వెంకటేష్, ఏఎన్ఎం గీత, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

నాసిరకంగా డ్రైనేజీ పనులు

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లిలోని డ్రైనేజీ పనులను గుత్తేదారు నిర్లక్ష్యంతో నాసిరకంగా చేపడుతున్నారని గ్రామానికి చెందిన శ్రీనివాసులు, శ్రీధర్, పలువురు గ్రామస్థులు గురువారం ఎంపీడీవో కార్యలయ సూపరిండెంట్ కిషన్‌రావుకు వినతి పత్రం అందజేశారు. నాణ్యతలేని ఇసుక, సిమెంట్ వాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారని ఇదే విషయాన్ని పీఆర్‌ఏఈకి తెలియపరిచిన అలాగే నిర్మిస్తామని సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారితో పాటు గుత్తేదారునిపై చర్యలు తీసుకొని పనులు నాణ్యతగా చేపట్టేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

విద్యుత్ కార్యాలయ స్థల పరిశీలన

జడ్చర్ల: జడ్చర్లలో విద్యుత్‌శాఖ సెక్షన్ కార్యాలయం ఏర్పాటుకై విద్యుత్‌శాఖ ఎస్ఈ రాముడు స్థలపరిశీలన చేసారు. జడ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని వేంకటేశ్వర దేవాలయ సమీపంలో 10శాతం గ్రామపంచాయతీ స్థలం ఉందని, ఆ స్థలాన్ని కేటాయిస్తామని సర్పంచ్ బుక్కవెంకటేశ్ తెలిపారు. సెక్షన్ కార్యాలయం ఏర్పాటు చేసిన పక్షంలో వినియోగదారులకు మరిన్ని సేవలు అందించడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంజీవ్‌రెడ్డి, ఏడీఈ థౌర్యానాయక్, ఉపసర్పంచ్ డి.శ్రీనివాస్ తదితరులున్నారు.

నోటుపుస్తకాల పంపిణీ

జడ్చర్ల: విద్యార్థులకు మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో నోటుపుస్తకాలను పంపిణీ చేసారు. కావేరమ్మపేటలోని గ్రామ పంచాయతీ కమ్యూనిటీ భవనంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దిపెంటయ్య మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పేదవిద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులు 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బుక్కచెన్నయ్య, గంపచంద్రమోహన్, వెంకట్రావు, సామలనర్సిములు, జైపాల్‌రెడ్డి, సర్పంచ్ బుక్కవెంకటేశ్, విఠాలశ్రీనివాసులు, పెద్దిరంగనాథ్, బుక్కమహేష్ పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచాలి

● దుమ్ముపట్టిన పరికరాలు, భవిత కేంద్రం ఐఈడీపై ఆగ్రహం

● ఏఎంవో హేమచంద్రుడు

జడ్చర్ల: పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచాలని ఏఎంవో హేమచంద్రుడు సూచించారు. మండలంలోని మల్లెబోయిన్‌పల్లి, నక్కలబండతండా, పోచమ్మగడ్డ తండాలలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మల్లెబోయిన్‌పల్లి పాఠశాలలో విద్యా వలంటీర్‌లలో ఒకరిని మరో పాఠశాలకు బదిలీచేస్తామన్నారు. అనంతరం ఎమ్మార్సీ, భవిత కేంద్రాలను సందర్శించారు. భవిత కేంద్రంలో పరికరాలు దుమ్ముపట్టి ఉండడంతో ఐఈడీ విజయలక్ష్మీపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని పరికరాలు వినియోగంలో ఉండాలని సూచించారు.



ఐఈడీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏఎంవో హేమచంద్రుడు

కళాశాలల బంద్ ప్రశాంతం

దేవరకద్ర: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాలల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఏబీవీపీ మండల కన్వీనర్ కర్నాకర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తామని తెలిపారు.

గ్యాస్ వాడకంపై అవగాహన

చిన్నచింతకుంట: మండలంలోని అప్పంపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు గ్యాస్ వాడకంపై గ్యాస్ సేఫ్ ఇండియా ప్రతినిధి నరేందర్‌రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్యాస్ వాడకం సమయంలో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వారికి వివరించారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు నులిపురుగుల మందులు వేయించాలి

దేవరకద్ర: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ సెంటర్లలో ఉన్న ప్రతి విద్యార్థికి నులిపురుగు మందులను వేయించే విధంగా చూడాలని జిల్లా స్పెషల్ ప్రోగ్రామ్ అధికారి ఉమాదేవి, డాక్టర్ సరితకు సూచించారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ప్రతి ఇళ్లు తిరిగి 9 నెలల నుంచి 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ నట్టల మందును వేయించే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు పద్మ, అంజమ్మ, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

దేవరకద్ర: మండల కేంద్రంలో బస్‌పాస్ కౌంటర్ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ చందుగౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బస్‌పాస్ కోసం విద్యార్థులు చదువును వదిలిపెట్టి మహబూబ్‌నగర్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి దేవరకద్రలో కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సంజీవరాయుని ఆలయంలో హోమం



పూజలు చేస్తున్న దంపతులు

భూత్పూర్: మండల కేంద్రంలోని సంజీవరాయుని దేవాలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గురువారం హోమం, నవగ్రహాల పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వేదపండితుల చేత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలకు ధాన్యాదివాసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎగ్గని నర్సింహులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శరబయ్యగౌడ్ దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆల



దేవరకద్ర: ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ సుమిత్ర మహాజన్‌ను గురువారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌కు ఉపాధ్యాయుల వినతి

భూత్పూర్: ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించే కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం డీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం వెంటనే కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను వర్తింపచేయాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో నులిపురుగుల నిర్మూలన

భూత్పూర్: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే పిల్లల్లో నులిపురుగులు వచ్చే అవకాశాలు ఉండవని ఉపాధ్యాయులు వివరించారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సన్ రైజ్ గ్లోబల్ స్కూల్‌లో ఆల్‌బెండజోలం మందు గోలీలను పంపిణి చేశారు.

వానపడితే జారుడే..

- బురదమయమైన అమ్మాపూర్ రహదారి
- రాత్రి వేళల్లో తరచూ ప్రమాదాలు



బురదమయంగా మారిన రహదారి

చిన్న చింతకుంట: మండలంలోని అమ్మాపూర్, చిన్న ంతకుంట, కురుమూర్తి క్షేత్రానికి వెళ్లే రహదారి చిత్తడిగా మారింది. దీంతో రహదారిపై కాలుపెటడితే.. జారుడే అన్న చందంగా రహదారి పరిస్థితి తమారైంది. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రహదారులకు బీటీ రోడ్లుగా మారుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని చెప్పుకుంటుంది. కానీ మండలంలోని ప్రాధాన్యత గల అమ్మాపూర్, చిన్న చింతకుంట రహదారిపై దృష్టి సారించకపోవటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పూర్తిగా నరకానికి నకళ్ళుగా మారింది. ప్రస్తుతం వర్షాలు కురియడంతో రహదారి పూర్తిగా బురదమయంగా మారి కనీసం నడవడానికి వీలులేకుండా ఇబ్బందిగా ఉంది. నిత్యం దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి, తిర్మాలాపూర్, గూడూరు, ముచ్చింతల గ్రామాలకు చెందిన ప్రజలు మండల కేంద్రానికి అవసరాల నిమిత్తం వస్తుంటారు. మండల కేంద్రం వారే కాకుండా నర్వ, మక్తల్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు మండల కేంద్రం గుండా ఇదే రహదారిలో వెళ్తుంటారు. కొత్తకోటకు వెళ్లేందుకు ఈ రహదారి బైపాస్‌లా ఉపయోగపడుతుండటంతో ప్రజలు అధిక సంఖ్యలో ఈ రహదారిపై వెళ్తుంటారు. కానీ రహదారి సరిగ్గా లేకపోవటంతో, ప్రస్తుతం ఇటు వైపుగా వెళ్లేందుకు భయంతో జంకుతున్నారు. చీకటి పడిందంటే, వద్దు బాబోయ్ ఈ రహదారి అంటూ వణుకుతున్నారు. పగలు కూడా నడవలేని విధంగా మారింది. సమీప గ్రామాల ప్రజలు చాలా వరకు మండల కేంద్రానికి నడిచే వస్తుంటారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ దారిని బీటీ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న భూ సర్వే



చౌదర్‌పల్లిలో భూ సర్వేను చేస్తున్న తహసీల్దార్

దేవరకద్ర/భూత్పూర్: భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూరికార్డుల సర్వేలో భాగంగా గురువారం మండలంలోని చౌదర్‌పల్లి, హజిలాపూర్, గ్రామాల్లోని రెవెన్యూ అధికారులు భూ సర్వే నిర్వహించి రికార్డులను పరిశీలించారు. భూత్పూర్‌లో తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ అధికారులకు రైతులు సహకరించాలన్నారు. గత మూడు రోజులుగా గ్రామాల్లోని రైతులు పట్టాపుస్తకాలతో పాటు వారి ఆధార్‌కార్డులను పరిశీలించి నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పాఠశాల విద్యార్థులకు యూనిక్ ఐడీ కార్డుల పంపిణీ



ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అడ్డాకుల: మండలంలోని కాటవరం స్వచ్ఛ పాఠశాల మరో ప్రత్యేకతను సంతరించుకుంది. పాఠశాలను అడ్డాకుల పోలీసులు దత్తత తీసుకున్న సంగతి విధితమే. అక్కడి ఉపాధ్యాయుల సహాయంతో పాఠశాల అన్ని అంశాల్లో అభివృద్ధి చెందింది. గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యూనిక్ ఐడి కార్డులను అందజేశారు. కేవలం కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు యాజమాన్యాలు ఇలాంటి కార్డులను ఇస్తాయి. పాఠశాల విద్యార్థులు ఆ స్థాయిలో రాణించాలని వారి తల్లిదండ్రులు విద్యార్థుల చదువు, ఉపస్థితి తెలుసుకునేలా తయారు చేసిన యూనిక్ గుర్తింపు కార్డులను ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తయారు చేయించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు యం. ధనలక్ష్మి, ఉపాధ్యాయుని స్వాతి, ఎస్సై సతీమణి సరోజ, పాఠశాల చైర్మెన్ శ్రీనివాసులు ఉన్నారు.

బస్సు కింద పడిన విద్యార్థికి గాయాలు

వెల్కిచర్ల (భూత్పూర్): బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యార్థి బస్సు ఎక్కుతూ కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్సై కృష్ణప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెల్కిచర్ల గ్రామానికి చెందిన మల్లేష్‌గౌడ్ అనే వ్యక్తి కుమారుడైన గణేష్‌గౌడ్ అనే విద్యార్థి మహబూబ్‌నగర్‌లోని గాంధీ రోడ్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. అయితే రోజు వారి మాదిరిగానే పాఠశాలకు వెళ్ళేందుకు గురువారం ఉదయం వెల్కిచర్ల గ్రామం వద్ద బస్టాప్ దగ్గర నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్ వెలుతున్న ప్రైవేటు ఆర్టీసి అద్దెబస్సు (టీఎస్ 06 యూబీ 8786)అనే నంబర్ గల బస్సు వెల్కిచర్లకు వచ్చింది. ప్రయాణికులతో పాటు గణేష్‌గౌడ్ బస్సు ఎక్కుతుండగా బస్సు డ్రైవర్ మురికి వెంకటయ్య బస్సును నిర్లక్ష్యంగా నడపడంతో బస్సు ఎక్కుతున్న గణేష్‌గౌడ్ కిందపడడంతో కాలికి తీవ్రగాయాలయ్యాయి. అయితే విద్యార్థిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి తండ్రి మల్లేష్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

మినీ ఇంటర్వ్యూ

ఆశాజనకంగా పంటలు

- మండల ఏవో రామకృష్ణ



చిన్నచింతకుంట: మండలంలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు ఆశాజనకంగా ఉన్నాయని మండల వ్యవసాయాకారి రామకృష్ణ తెలిపారు.

ప్రస్తుతం మండలంలో ఏఏ పంటలు, ఎన్ని ఎకరాల్లో సాగుచేశారు?

మండలంలో వరి, కంది, పత్తి, మొక్కజొన్న, ఆముదం, చెరుకు పంటలనుసాగు చేయడం జరిగింది. ఇందులో వరి 4వేల ఎకరాల్లో, పత్తి 10వేల ఎకరాల్లో, కంది 8వేల ఎకరాల్లో, ఆముదం, చెరుకు, జొన్న మొత్తం కలిపి 2వేల ఎకరాల్లో సాగుచేశారు.

పంటల తెగుళ్లనివారణకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలకు కొన్నితెగుళ్లు సక్రమించే అవకాశముంది. గత రెండు రోజులుగా మండలంలోని ఫర్దీపూర్, కురుమూర్తి గ్రామాల్లో పంట పొలాల్లో పరిశీలిస్తున్నాం. వరిలో కాండం తొలిచే పురుగు కారణంగా పంట లుదెబ్బతినే పరిస్థితి ఉంది. చీడ పీడ నివారణకు సరైన మందులు వాడితే మేలు జరుగుతుంది.

రైతులను ఎలా చైతన్య పరుస్తున్నారు?

గ్రామాల్లో ఒక లక్ష్యంగా ఎంచుకొని రైతులు నష్టపోకుండాఉండేందుకు పంటలను పరిశీలిస్తు వారి చీడ పీడ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదానిపై సమగ్ర వివరిస్తున్నాం. దీని ద్వారా రైతులతో అభిప్రాయాలు సేకరించి వారికి సూచనలు, సలహాలు అందిస్తున్నాం.

ప్రస్తుతం రైతులకు సబ్సిడీ కింద ఏమైన వచ్చాయా?

ప్రస్తుతం 5 టన్నులు జింకు అందుబాటులో ఉంది. అర్హత గల రైతులు తమ పాసు పుస్తకాలను తీసుకొచ్చిపొందవచ్చు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చిన్నంబావి: బైక్ ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన లోకేష్ గత నెల 30న రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.


సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాలమూరు ప్రాజెక్టుల

పునరుజ్జీవం చేసే వరకు పోరాటం

● ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీళ్ల కేటాయింపు ఉన్న ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టులలో నీటినిల్వ తగ్గిందని వాటి పునరుజ్జీవనానికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించాలని కోరుతూ ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే చిన్నారెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని దర్గా చౌక్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కింద 90 శాతం సాగు నీటి సౌకర్యం ఉందని అలాంటి వాటి పునరుజ్జీవనానికి రూ. 2వేల కోట్లు కేటాయించి 40 శాతం సాగునీటి సౌకర్యం ఉన్న పాలమూరు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి కేసీఆర్ మొండి చూపారని విమర్శించారు. జిల్లాలో నీటి కేటాయింపు ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా, కేటాయింపు లేని కల్వకుర్తి, పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం తగదన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎంపీగా పని చేసిన కేసీఆర్ ఆర్డీఎస్, ప్రాజెక్టుకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి గగ్గోలు పెట్టి అధికారం వచ్చాక మర్చి పోయారని దుయ్యబట్టారు. ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు పూర్తి నీటి కేటాయింపు కోసం ముఖ్యమంత్రి వెంటనే కార్యచరణ ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో మిత్రపక్షాలతో కలిసి పోరాటానికి కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌ప్రసాద్, ధనలక్ష్మి, ఎండీ. బాబా, చంద్రమౌళి, నందిమల్లశ్యామ్, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.


నిరాహార దీక్షలో పాల్గొన్న చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు

దోపిడీ రాజ్యానికి అంతం పలకాలి

-బీజేపీ నాయకులు నాగం జనార్దన్‌రెడ్డి


మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి: రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వంలో దోపిడీ, అవినీతి రాజ్యమేలుతున్నాయని వీటిని ప్రజలు అంతం చేయాల్సిన పరిస్థితి ఆసన్నమైందని బీజేపీ జాతీయ నాయకులు నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యోగా భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ మండల బూత్ స్థాయి కమిటీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని, ప్రజలు ఆపద అన్నప్పుడల్లా వారి వెన్నంటి నడిచానని, అన్నారు. నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌స్టేషన్లు,గ్రామీణ హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, రోడ్లు, తనహయాంలోనే జరిగాయన్నారు. తాగునీటి కోసం రామన్‌పాడు పథకం ద్వారా నీరందించానని, గుడిపల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలో సాగునీరు కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశానన్నారు. ప్రస్తుత టీఆర్‌ఎస్ నాయకులు గతంలో అయిన పథకాలను తాము చేశామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ ఒకసారి చేయకపోవడం వల్ల రైతులు వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడిందన్నారు. ప్రజలు ఏఅవసరమున్నా తన దగ్గరికి నేరుగా కలవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, ఎంపీపీ హైమావతమ్మ, మండల బిజేపి అధ్యక్షుడు మామిళ్లపల్లి యాదయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంగ్రావు, జిల్లా నాయకులు బాలగౌడ్, అర్జుం రవి, కాశన్న, వెంకట్రాములుతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో మార్కెట్ డైరెక్టర్ ఆత్మహత్య

కల్వకుర్తిఅర్బన్: అప్పుల బాధతో క్రిమి సంహారక మందు తాగి కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ పీ. రవీందర్‌యాదవ్ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ పీ.రవీందర్‌యాదవ్ టీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల్లో ఒకరు. ఆయన ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపానికి గురై తన వ్యవసాయ పొలంలో బుధవారం అర్ధరాత్రి క్రిమి సంహారక మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. రాత్రి ఒంటి గంట అయినా ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా మంచంపై పడి ఉన్నాడని తెలిపారు. వెంటనే కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో రవీందర్‌యాదవ్ మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జలందర్‌రెడ్డి పేర్కొన్నారు. రవీందర్‌యాదవ్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమారులు అభినవ్, ధనుష్‌లు ఉన్నారు.

నివాళులర్పించిన టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్కా జైపాల్‌యాదవ్

టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్కా జైపాల్‌యాదవ్ రవీందర్‌యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో రవీందర్ యాదవ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ధ్యాప విజితారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. టీఆర్‌ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ బాలాజీసింగ్, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ బృంగి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ గిరి పర్వతాలుగౌడ్, కౌన్సిలర్, కార్మిక నేత అయినేని సూర్యప్రకాష్‌రావు, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిం గం విజయ్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల శాఖ అధ్యక్షులు కొండూర్ గోవర్ధన్, నాయకులు చింతల రమణారెడ్డి, పసుల సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్కా జైపాల్‌యాదవ్, (ఇన్ సెట్లో) రవీందర్‌యాదవ్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇటిక్యాలరూరల్: ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఇటిక్యాల ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చాగాపురం గ్రామానికి చెందిన జూలపాకుల కుష్టన్న(35) ద్విచక్ర వాహనంపై తన గ్రామం నుండి గద్వాలకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కల్వర్టు దాటుతుండగా అదుపుతప్పి కిందపడటంతో తలకు బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంతర్‌రాష్ట్ర రహదారిపై విద్యార్థుల రాస్తారోకో

గట్టు: బస్సు సమయవేళల మార్పుపై ఆగ్రహించిన విద్యార్థులు గురువారం అంతర్‌రాష్ట్ర రహదారి అయిన బల్గెర దగ్గర రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ప్రతి రోజు అయిజ నుండి సింధనూరుకు వెళ్లే బస్సు సమయాన్ని అధికారులు ఇటీవల మార్పు చేశారని ఆరోపించారు. సింధనూరు నుండి వయా బల్గెర మీదుగా వెళుతున్న బస్సు గతంలో సరైన సమయానికి వచ్చేదని ప్రస్తుతం సమయం మార్పు ఆయా గ్రామాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఆలస్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో గట్టు ఎస్సై విజయ్ కుమార్ అక్కడికి చేరుకుని విద్యార్థులకు సర్ది చెప్పినా వినకపోవడంతో డీఎంతో మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.


రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

అలరించిన అన్నమయ్య సంకీర్తన

గద్వాల: అన్నమయ్య సంకీర్తనలు వెంకటేశ్వరుడి భక్తులను అలరించాయి. గురువారం మహంకాళి కరుణాకుమార్ స్వగృహంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి గద్వాల సంస్థానం కానుకగా ఏటా దసరా నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా సమర్పించే ఏరువాడ జోడు పంచెల తయారీ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో గద్వాలకు చెందిన అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించే గాయకులు పలువురు శ్రీవారికి పాదార్చన చేశారు. ఓ వైపు చేనేత కార్మికులు ఏరువాడ జోడుపంచెలు తయారు చేస్తుండగా మరో వైపు సంకీర్తనలు ఆలపించారు. ఈ దృశ్యాన్ని చూడటానికి ఆ కాలనీలో ఉండే భక్తులు, మహిళలు అక్కడకు చేరుకున్నారు. స్థానిక గాయకుడు సామవేదం వేణుగోపాలచారి, విశ్వనాథ్, శుభ తదితరులు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.


సంకీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

ఆన్ లైన్ సేవలను పునరుద్ధరించాలి

కోడేర్: తహసీల్దార్ కార్యాలయంలో రెండు నెలలుగా ఆన్ లైన్ సేవలు పనిచేయక పోవడంతో భూములు కొనుగోలు చేసి న రైతులు ఆన్ లైన్ లో నమోదు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆన్ లైన్ సేవలు పునరుద్ధరించాలని మండల రైతులు కోరారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



వినతి పత్రం అందిస్తున్న జటప్రోల్ గ్రామస్థులు

పెంట్లవెల్లి: కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జటప్రోల్ గ్రామస్థులు మండల కేంద్రంలోని తహసీల్దార్ వెంటకరమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలో కృష్ణానదిలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇసుక తరలింపుతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని అన్నారు. రాబోయే కాలంలో గ్రామంలో తాగునీటి సమస్యలు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇసుక తరలింపుపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఖాజమైనొద్దిన్ , పుల్లన్న, నాగిరెడ్డి, బుగ్గన్న, వెంకటస్వామి, బాల్‌చందర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగులో సంరక్షణ చర్యలు పాటించాలి



మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

పెద్దకొత్తపల్లి: మొక్కజొన్న సాగులో రైతులు సంరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి మదుశేఖర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతుల పొలాలను పరిశీలించారు. మొక్కజొన్నలో అక్కడక్కడ కాండం తొలుకు పురుగు, పేనుబంక తెగుళ్లు గమనించామన్నారు. వీటి నివారణకు కార్బొఫ్యూరాన్ గులుకలు ఎకరాకు 6 కిలోల నుంచి 8 చొప్పున వేయాలని అన్నారు. లేదా కొరజాన్ 40 మిల్లీలీటర్లు, 200 వందల లీటర్ల నీటిలో కలిపి ఒక ఏకరాకు పిచ్చికారి చేయాలని వారు సూచించారు. గత 3 రొజులుగా ముసురు కురుస్తున్న వర్షాలకు రైతులు మొక్కజొన్నకు యురియాను వేయాలని కొరారు.

'సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి'

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆర్ఇ గోవింద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడంలేదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో భరత్ చంద్ర, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల బంద్ ప్రశాంతం

కొల్లాపూర్: ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కళాశాల బంద్ కార్యక్రమాన్ని కొల్లాపూర్‌లో ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కళాశాలలను మూసివేయించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరుతూ శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. విద్యార్థి నాయకులపై ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జి చేయడం తగదన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఏబీవీపీ ఆందోళన నిర్వహిస్తుందని అ సంఘం తాలూకా కన్వీనర్ మెంటే శివ కృష్ణ పేర్కొన్నారు. కళాశాల బంద్ నిర్వహించిన ఏబీవీపీ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్ కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుతో విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్ , భానుప్రకాష్, నరేష్, ఆంజనేయులు, భాస్కర్, కురుమూర్తి, పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



విద్యార్థులకు నులిపురుగుల మందు వేస్తున్న అధికారులు

కొల్లాపూర్: విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న నులిపురుగుల నివారణ మందులను గురువారం పట్టణంలోని గాంధీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చిన్న నిరంజన్ రావు మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి జెవి రామారావు, జడ్పీటీసీ హనుమంతు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎక్బాల్ నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. అదే విధంగా పట్టణంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ హేమలత, డాక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులకు నులిపురుగుల మందులను వేశారు. విద్యార్థులు పరిశ్రుభత వాతావరణంలో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రహీంపాష, బొరెల్లి మహేష్, ఉపాధ్యాయులు శ్రీకాంత్ , వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్లు రమేష్, తదితరులు న్నారు.

పెద్దకొత్తపల్లిలో

పిల్లలకు నులి పురుగుల మాత్రలను వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పెద్దకొత్తపల్లి ఇన్ చార్జి డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాత్రల వల్ల కడుపులో ఉన్న నులి పురుగులు నశిస్తాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కవిత, రవి కుమార్, కసూర్బా ప్రిన్సిపాల్ శారద, ఎన్ ఎం బాగ్యమ్మ ఆశ కార్యకర్తలు, తదితరులున్నారు.

కొడేర్‌లో

మండలంలోని విద్యార్థులకు నులిపురుగుల మందు వేసుకోవాలని డాక్టర్ మనిప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కోడేర్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 సంత్సరాలలోపు ఉన్న విద్యా ర్థులందరూ నులిపురుగుల మందును వేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీకాంత్ , ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, దేవిరాణి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో

పసిపిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగుల నివా రణ మందును వేయాలని సర్పంచ్ కొట్ల సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పిల్లలకు నులి పురుగుల మందులను వేశారు. కార్యక్రమంలో ఆర్ఐ గోవింద్ రెడ్డి , వైద్యాదికారి మంగమ్మ, ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

తీసుకున్న రుణాలను విధిగా చెల్లించాలి

కోడేరు: గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను మహిళలు ప్రతినెల విధిగా చెల్లించాలని ఏపీఎం పార్వతమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులో తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాలని సమావేశాలకు మహిళ సంఘం సభ్యులు విధిగా హాజరుకావాలని అన్నారు. పొదుపుతో పాటు ప్రభుత్వం అందించిన రుణాలను వినియోగించుకోవాలని అన్నారు.

హరితహారంలో భాగంగా మొక్కల పంపిణీ

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఉసేన్ , మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వుండాలన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఐకేపీ అధ్వర్యంలో హరితహారంపై ర్యాలీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో హరితహారంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొట్ల సురేందర్, ఎంపీటీసీ పల్లె నాగరాజు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకొనేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గోవింద్‌రెడ్డి, వార్డు సభ్యుడు ఎర్రశ్రీను, తలారి హనుమంతు, బత్తిని రాజు, వేణు, ఐకెపీ మహిళలు పాల్గొన్నారు.

'మాలలను ప్రభుత్వం ఆదుకోవాలి'

పెంట్లవెల్లి: తెలంగాణ ప్రభుత్వం మాలలను ఆదుకోవాలని మాలల చైతన్య సమితి మండల నాయకుడు ఎర్రశ్రీను అన్నారు. గురువారం మండల కేంద్రలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భాగస్వాములైన మాలలను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చుస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని కానీ మాలలకు మాత్రం సంక్షేమ పథకాలలో ప్రత్యేక కోటా కేటాయించడం లేదన్నారు. కార్యక్రమంలో మూలే వేణుగోపాల్, కొట్ల శ్రీనివాసులు, ఆవుట కుమార్, నర్సింహ్మా, చెన్న కేశవులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదలపై టీడీపీ ఆగ్రహం

కొల్లాపూర్: రాజకీయపార్టీలో వుండి ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తులపై రౌడీషీటర్ కేసులు నమోదుచేసి పోస్టర్ల ద్వారా బహిర్గతం చేయడం మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని అ పార్టీ జిల్లా నేతలు చంద్రశేఖర్ శెట్టి పసుపుల నర్సింహ్మలు పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ దీనిపై మానవ హక్కుల కమిషన్ కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను సొంత బిడ్డలుగా చుసుకుంటామన్న కేసీఆర్ హక్కుల సాధనకోసం పోరాడిన వ్యక్తులపై రౌడిషీటర్ కేసు నమోదు చేయించడం తగదన్నారు. సీమాంధ్ర పాలనలో కూడా ఎప్పుడు ఇలాంటి ఘటనలు జరగలేదని అన్నారు. రౌడిషీటర్ల పేరుతో పట్టణంలో పోస్టర్లు వేయడాన్ని వారు వ్యతిరేకించారు. సమావే శంలో టీడీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్కో ఏఈః:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కల్వకోల్ సర్పంచ్ పెబ్బేటి విజేయుడు



పెద్దకొత్తపల్లి: కల్లకోల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ పెబ్బేటి విజేయుడు గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

గ్రామంలో ఉన్నటువంటి వనరులను ఉపయోగించుకుని గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తున్నాను. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో ప్రజల తాగునీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్నాం.

అంతర్గత రహదారుల పరిస్థితి ఎమిటి ?

గ్రామానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుండి 77 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఆ నిధులతో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తాం.

ఇంటి పన్నులు వసూలు చేశారా ?

గ్రామంలో 4 సంత్సరాల నుంచి 8 లక్షల రూపాయల ఇంటి పన్నులు వసూలు చేశాం. వీటిని గ్రామ పంచాయతీ ఖాతాలో జమచేసి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాము.

గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామంలోని రహదారుల వెంట ఉన్న కంపచెట్లను కొట్టివేయడం, చెత్తచెదారం తీసివేయడం, డ్రైనేజీలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాం.

గ్రామంలో స్మశానవాటిక, డంపింగ్ యార్డులు వున్నాయా ?

గ్రామానికి అనుసంధనంగా వున్న రెండున్నర ఏకరాల స్థలాన్ని స్మశానవాటిక కోసం కేటాయించడం జరిగింది.

ఎక్కడ పడిన చెత్త అక్కడ.. చినుకు రాలినా బురదమయంగా మారే రోడ్లు.. ఇళ్లల్లోకి వచ్చే మురుగునీరు.. దోమలతో జనం సహవాసం.. కుళాయిల నుంచి వస్తున్న కలుషిత నీరు.. ఇలా మొత్తం కాలనీలో సమస్యలే ఉన్నాయి.. పట్నంలో ఉన్నామనే ఫీలింగే లేదు.. ఇది గోల్‌మజీద్ సమీప కాలనీవాసుల ఆవేదన..

కాలనీ ఖబర్

మా పట్నంలో అంతే..


కాలనీలో పందుల స్వైర విహారం

- గోల్‌మజీద్ సమీప కాలనీల్లో సమస్యల తిష్ట
- అంతర్గత రోడ్లు అధ్వానం
- చినుకుపడితే అంతా బురదే
- ఎక్కడి చెత్త అక్కడే
- పడకేసిన పారిశుధ్యం
- స్థానికుల ఆందోళన

గోల్ మజీద్ (వీరన్నపేట) : పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గల గోల్‌మజీద్ సమీప కాలనీల్లో సమస్యలు తిష్టవేశాయి. చెత్తడంపులు లేక పోవడంతో ఇళ్లలోని చెత్త రోడ్లపైన, పరిసర ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల వారికి దోమలు, ఈగలు, పందుల బెడద ఎక్కువైందని స్థానికులు అంటున్నారు. ఇది ఇలా ఉంటే కాలనీలో అంతర్గత సీసీరోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కొన్ని ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడంతో అంతా గుంతలమయంగా మారాయి. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఇళ్లలోకి బురదనీళ్లు వస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి కోయిల్‌సాగర్ నుంచి వస్తున్న తాగునీరు మొత్తం బురదగా వస్తున్నాయి. ఒక్కోసారి పురుగులు కూడా వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ నీటిని తాగలేకపోతున్నామని, కాలనీలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. అలాగే మున్సిపాలిటీ వారు రోడ్లను శుభ్రపరచడం లేదని, వారానికి రెండు సార్లు వచ్చి పైనపైన ఊడ్చి వెళ్తారని, చివరకు డ్రైనేజీలను కూడా తియ్యరని ఆరోపిస్తున్నారు. సమస్యలను పలుమార్లు మా కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని విమర్శిస్తున్నారు. పుర పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

నీళ్లలో పురుగులు వస్తున్నాయి..

మా కాలనీలో కోయిల్‌సాగర్ నీళ్లు బాగానే వస్తున్నా వాటిలో తోక పరుగులు వస్తున్నాయి. అప్పుడప్పుడు బురదనీళ్లు వస్తున్నాయి. వాటిని తాగాలంటే కష్టం అవుతుంది. మా కాలనీలో ఒక ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. లేదంటే కష్టంగా ఉంటుంది.

● ఫర్హత్ ఉల్లాఖాన్, కాలనీవాసి

మురుగునీరు ఇళ్లలోకి వస్తుంది..

మా కాలనీలోని డ్రైనేజీల్లో చెత్త తొలగించక పోవడంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఇళ్లల్లోకి బురద నీళ్లు వస్తున్నాయి. ఆ డ్రైనేజీ కూడా చిన్నగా ఉంది. వన్ టౌన్ , ఎర్రమన్నుగుట్ట, వీరన్నపేట వంటి ఎత్తు ప్రాంతాల నుంచి నీళ్లు రావడంతో కెపాసిటీ సరిపోడం లేదు.

● ఖాదర్, కాలనీవాసి

అంతర్గత రోడ్లు దారుణంగా ఉన్నాయి..

మా కాలనీలో వేసిన రోడ్లు కొన్నేళ్ల క్రితం నాటివి. అవి ఇప్పుడు కంకర తేలి గుంతలమయంగా మారాయి. చిన్నపాటి వర్షం వచ్చినా మురుగునీరు నిలుస్తుంది. మస్జిద్‌లోకి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదు.

● యూసుఫ్, కాలనీవాసి


గుంతలుగా మారిన అంతర్గత రోడ్డు

వర్గీకరణ బిల్లును ఆమోదించాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కావలి కృష్ణయ్య

పాలమూరు : ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేసి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కావలి కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల నుంచి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామన్నారు. ఎస్సీల్లో 59 ఉపకులాలు ఉన్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీలకు 15శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే అందులో ఒకే కులానికి చెందినవారు రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా అన్నివిధాలుగా ప్రభుత్వ ఫలాలను అనుభవిస్తున్నారని గత ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమానికి అన్ని పార్టీలు మద్దతుగా నిలుస్తున్నావని, సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరిస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గుడిసె వెంకటయ్య, పోలె బాలయ్య, రావుగల్ల బాబురావు, కంతి ఖాదరయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

ఫౌండేషన్‌కు మధ్యాహ్న పథకం వద్దు

- కలెక్టర్‌కు కోస్గి మండల వంట కార్మికుల మొర

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సంపూర్ణ చారిటెబుల్ ఫౌండేషన్‌కు అప్పజెప్పవద్దని కోస్గి మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికులు కలెక్టర్‌ను కోరారు. చారిటెబుల్ ఫౌండేషన్‌ను రద్దు చేసి మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని వారు గురువారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ మధ్యాహ్న భోజన పథకం చారిటెబుల్ ఫౌండేషన్‌కు అప్పజెప్పేది ప్రభుత్వ నిర్ణయమని, ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న కార్మికులు ఎప్పటిలాగే గంటసేపు పిల్లలకు భోజనం వడ్డిస్తే చాలని, అందుకు గౌరవ వేతనం రూ.వెయ్యి తీసుకోవచ్చన్నారు. మిమ్ములను ఎవరూ తొలగించరని హామీ ఇచ్చారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న కోస్గి మండల మధ్యాహ్న భోజన కార్మికులు

చోరీకి పాల్పడిన యువకుడి అరెస్టు

- రెండు సెల్ ఫోన్లు, రూ.12 వేలు స్వాధీనం

కొత్తపేట/హైదరాబాద్ : తలుపులు తెరచి ఉన్న ఇంట్లో నిద్రిస్తున్న గృహిణిని బెదిరించి రెండు సెల్ ఫోన్లు, రూ.12 వేల నగదు ఎత్తుకెళ్లిన యువకుడిని ఎల్‌బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎల్‌బీనగర్ డివిజన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వేణుగోపాల్‌రావు కేసు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లోని భగీరథకాలనీకి చెందిన నారాయణదాస్ విజయ్‌సారథి(23) కొత్తపేట సంతోష్ ఆర్కేడ్‌లో ఉంటూ ఓ కంపెనీలో యానిమేషన్ పనులు చేస్తున్నాడు. గత ఏప్రిల్ 24న రాత్రి హస్తినాపురం పరిధిలోని ఏపీఎస్ఈబీ కాలనీలో గల ఓ ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కునే యత్నం చేశాడు. ఆమె మేల్కొని గట్టిగా అరవబోతే బెదిరించి, చెంపపై బలంగా కొట్టాడు. దీంతో ఆమె స్పృహ కోల్పోయింది. వెంటనే అతడు రూ.12 వేల నగదు, 2 క్రెడిట్ కార్డులు, 3 డెబిట్ కార్డులు గల పర్సు, రెండు సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లాడు. సదరు గృహిణి ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డీఎస్సైలు టి.అవినాష్ బాబు, వై.లక్ష్మీనారాయణ, క్రైం సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు. గురువారం నిందితుడిని ఎల్‌బీనగర్‌లో అరెస్టు చేసి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ పి.కాశిరెడ్డి, డీఐ ఎన్.ప్రవీందర్‌రావు, డీఎస్సైలు తదితరులున్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారక్‌

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బిర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్ టౌన్ సీఐ	9440795706
టూటౌన్ సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్ టౌన్ ఎస్సై	9440795704
టూటౌన్ ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

కోస్గి ఎస్సైగా కృష్ణయ్య

కోస్గి రూరల్: కోస్గి ఎస్సైగా కృష్ణయ్య బుధవారం సాయంత్రం చార్జీ తీసుకున్నారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్ లో విలేకర్లతో మాట్లాడుతూ భూత్పూర్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీ అయ్యారని తెలిపారు. గతంలో హైదారాబాద్‌లోని నారయణగూడా పోలీస్‌స్టేషన్ లో టాస్క్‌ఫోర్స్‌లో పనిచేశానాని అన్నారు. కోస్గిలో లాఅండ్‌ఆర్డర్‌ను కఠినంగా అమలు చేస్తానని అన్నారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : నక్షత్రం

నులిపురుగుల నివారణే లక్ష్యం




ఊట్కూర్ బాలుర ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డాక్టర్ నరేష్‌చంద్ర, మాత్రలు వేస్తున్న డాక్టర్ నిఖిత

ఊట్కూర్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సంధ్భంగా గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆసుపత్రి సిబ్బంది ఒకటి నుంచి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల వారికి ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నరేష్‌చంద్ర మాట్లాడుతూ పిల్లల్లో శారీరక పెరుగుదల లోపించడంతో పాటు రక్తహీనత ఏర్పడుతుందని అన్నారు. పిల్లలో కడుపు నొప్పి వస్తుందని అన్నారు. ఆల్‌బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులిపురుగులు రావని తెలిపారు. అన్ని ప్రభుత్వ, గురుకుల అంగాన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు మాత్రలు వేయించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో ఎం. హేంలాల్, సూపర్‌వైజర్ విజయ్ ప్రకాశ్, మణిమాల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు, ఆరోగ్యశ్రీ కార్యకర్త సురేష్, మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో..

మండలంలోని పులిమామిడి పీహెచ్‌సీ పరిధిలోని పులిమామిడి, ఎడవెల్లి, చిన్నపొర్ల, పెద్దపొర్ల, బిజ్వార్, అవుసులోన్‌పల్లి, పెద్దజట్రం, నిలుగూర్తి, కొల్లూర్ అమీన్‌పూర్, పగిడి మారి, తిప్రాస్‌పల్లి, మల్లెపల్లితో పాటు ఇతర గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రంల్లో ఇంటివద్ద ఉన్న వారికి నులి పురుగుల వల్ల కలిగే నష్టాన్ని వివరించి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మహేశ్వరి, సురేఖ, దేవికారాణి, గోవిందమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్‌లో..

మాగనూర్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది సూర్యప్రకాష్, హెచ్ ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లాఠీచార్జిని నిరసిస్తూ తరగతుల బహిష్కరణ

మాగనూర్: ప్రభుత్వ కళాశాలల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ కృష్ణయ్య, బీజేపీ, బీజేవైఎం నాయకులు మారెప్ప, అశోక్‌గౌడ్, నరేష్, శివప్ప, రాఘవేందర్ గౌడ్, విద్యా ర్థులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు నిరసనగా బంద్

ఊట్కూర్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కా రానికి కలెక్టరెట్ల ముందు ఆందోళన నిర్వహించిన ఏబీవీపీ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా గురువారం ఊట్కూర్‌లో జూనియర్ కళాశాల తరగతులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తేజ్, రాము, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు బియ్యం పంపిణీ

మక్తల్: మండలంలోని కాచ్వార్ వద్ద గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు గురువారం 50 కిలలో బియ్యాన్ని టీడీపీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ పంపిణీ చేసి మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో మండలంలోని బొందల్ కుంట, మాదన్ పల్లి, జక్లేర్ గ్రామాలకు చెందిన ఏడుగురు మృతి చెందారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కావలి తాయప్ప, జక్లేర్ సర్పంచ్ రాజమణి, మాధవ్‌రావ్, బాల్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులుగౌడ్, విశ్వనాథ్, రాజు, దత్తాత్రేయ పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల పరిశీలన

మక్తల్: సమగ్ర భూసర్వేలో భాగంగా గురువారం తహసీల్దార్ ఓంప్రకాష్ తిర్మలాపూర్ గ్రామాన్ని సందర్శించి రైతుల భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని గ్రామంలో రెవెన్యూ భూములను సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. భూ సర్వేకు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

'సెప్టెంబర్17ను ప్రభుత్వమే నిర్వహించాలి'

మక్తల్: తెలంగాణ విమోచనదినం సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కర్నెస్వామి, నియోజక వర్గ ఇన్ చార్జి కుర్వ హన్మంతు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ 1948లో రజాకార్ల పాలన నుంచి తెలంగాణా విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ , బీజేవైఎం అర్బన్ కమిటీ అధ్యక్షుడు చీరాల రాంమాధవ్ నర్సింహా, రాజేష్, నర్సిములు, పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర

కోస్గిరూరల్: విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ గురువారం కేసీఆర్ దిష్టిబొమ్మను శావయాత్ర చేసి కోస్గి శివాజీ చౌరస్తాలో దహనం చేశారు. ఏబీవీపీ నాయకుడు కోటకొండ రాము మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులను చిన్న చూపు చూస్తుందన్నారు. బద్రీనాథ్, మల్లేష్, అశోక్, మహేందర్ ప్రశాంత్ అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ఊట్కూర్: మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ (26) పాము కాటుకు గురై చికిత్స కోసం తరలిస్తుండా మార్గం మధ్యలో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం మేరకు గ్రామానికి చెందిన వెంకటేష్ బుధవారం తన పొలంలో కలుపు తీస్తుండగా పాము కాటు వేసింది. ఏమి మాట్లడకుండా పడిపోవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు నారాయణ పేట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ వైద్యులు పాము కాటు వేసిందని నిర్ధారించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం మహాబూబ్‌నగర్ ఆసుపత్రికి అంగు లెన్స్ లో తీసకెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు, గురు వారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. ఇంతలోనె మృతి చెందడంతో భార్య కన్నీరు మన్నీరుగా విలపించింది. మృతునికి భార్యతో పాటు తలిదండ్రులున్నారు. మృతి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకొవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రైతుల పరిహారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

కృష్ణ: దేవరకద్ర నుంచి కృష్ణా రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతు పరిహారం విషయంలో జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లానని సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతులతో ఆయన మాట్లాడారు. రైల్వేలైన్ నిర్మాణం పనులకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి తప్పకుండ పరిహారమందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాగా, రైతులు మాట్లాడుతూ కున్ని గ్రామస్థులు 92 ఎకరాలను కోల్పోతున్నారని వారికి ఇంత వరకు నష్ట పరిహారం చెల్లించలేదని, పనులు ఎలా ప్రారంభిస్తారని సబ్ కలెక్టర్‌ను ప్రశ్నించారు. స్పందించిన ఆయన భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారమందించేందుకు కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి పరిహార మందించేలా చూస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ యతీరాజ్, రైల్వేలైన్ నిర్మాణం పనుల ఈఈ సుభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజప్పగౌడ్, సుదర్శన్ , రాజు, రసూల్, తదితరులు ఉన్నారు.

భూముల సమాచారానికే సర్వే

• తహసీల్దార్ తిరుపతయ్య

ఊట్కూర్: గతంలో ఉన్న తప్పులను సరిదిద్దుతూ అన్ని వివరాలు సరిచేయడానికే రైతు భూసమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సర్వే కార్యక్రమంలో పాల్గొని వివరాలు పరిశీలించారు. ఉన్న భూమి వివరాలు ఆధార్‌కార్డ, పాస్ బుక్కు, ఫోన్ నంబర్లు ఇవ్వాలని అన్నారు. కొందరు రైతుల వివిరాలను రికార్డుల ద్వార పరిశీలించారు. అలాగే మండలంలోని వివిద గ్రామాల్లో కూడా విఆర్‌ఓలు, విఆర్‌ఏలు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ నర్సప్ప, విఆర్‌ఏలు రాజప్ప, రవి రైతులు పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్య శిబిరం

కోస్గి: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్‌క్లబ్ ఆఫ్ కోస్గి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు వైద్యుడు భాస్కర్‌గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని దాదాపు 80 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా అందులో 17 మందికి కంటి శుక్లాలలో పాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఉచిత ఆపరేషన్‌ల కోసం జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోడిగంటిహరి, కార్యదర్శి గందె ఓంప్రకాశ్, సురేశ్‌గౌడ్, శశిధర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మక్తల్: స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? అని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు శివారెడ్డి, రాజు, నేతాజీరెడ్డి, రాజుగౌడ్, బాలకృష్ణ గౌడ్, తదిరులు పాల్గొన్నారు.

'నారాయణ'పై చర్యలు తీసుకోవాలి'

మక్తల్: హైదరాబాద్‌లోని నారాయణ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీ ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా నారాయణ కళాశాల యాజమాన్యం పీజుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో మానసికంగా ఆందోళనకు గురై శ్రావ్య ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు. బాధిత కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు కురుమూర్తి, తరుణ్, గజపతి, రవీందర్ పాల్గొన్నారు.

టీవీవీ ఆధ్వర్యంలో..

శ్రావ్య మృతికి కారకులైన నారాయణ కళాశాల యజమాన్యంపై హత్యానేరం కింద కే సు నమోదు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక మక్తల్ నియోజక వర్గ కన్వీనర్ బండారి వెంకటేష్, సూర్యచంద్ర, విజయ్, మల్లేష్, రఘు, భరత్ తదితరులు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. నారాయణ వంటి కార్పోరేట్ కళాశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఊట్కూర్: శ్రావ్య మృతికి కారణమైన కళాశాల యూజయాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకుని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని పిడీఎస్‌యూ జిల్లా నాయకులు సమద్, కురుమూర్తి, డివిజన్ నాయకులు వినోద్, కేశవులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీకి ఎంపికైన విద్యార్థులు

ఊట్కూర్: మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదువుతున్నా మెహన్‌బాబు, శివశంకర్, కొండప్ప, శివశంకర్, జె.శ్రీకాంత్, రాహుల్, కె.అజయ్ అనే విద్యార్థులు రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో అదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖేల్‌కూద్ పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన విద్యార్థులు

కొన్నసాగుతున్న రెవెన్యూ సర్వే

కోస్గిరూరల్: కోస్గి మండల పరిధిలోని బోగారం, కొత్తపల్లిలో అధికారులు ఇంటింటి రెవెన్యూ సర్వే చేపట్టారు. రైతుల ఇళ్లకు వెళ్ళి భూ రికార్డులను పరిశీలించారు. కార్యక్రంలో ఆర్ఐ అశోక్, వీఆర్‌ఏ విశ్వరమ్మ, శ్రీనివాస్‌గౌడ్, వీఆర్‌వో రాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

మండలానికి జింక్ సల్ఫేట్

ఊట్కూర్: మండలంలో వరి సాగు చేసే రైతుల కోసం నాలుగు టన్నుల జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్నా తెలిపారు. సవుడు నేల ఉన్న వారు తప్పక పొలంలో వేసుకోవాలని అన్నారు.కావలసిన రైతులు పట్టదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని అన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

మహబూబ్‌నగర్ క్రైం : విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. జడ్చర్ల మండలం పోలెపల్లి పరిధిలోని గుడ్లకుంట తండాకు చెందిన నేనావత్ రాందాస్‌నాయక్ వ్యసాయ అవసరాలకు వినియోగించాల్సిన బోరుబావిని వాణిజ్య అవసరాల కోసం మీటర్ లేకుండా ట్యాంకర్లలో నీరు నింపుతూ విక్రయిస్తున్నాడు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశానుసారం ఎస్సై గాంధీనాయక్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరు పరిచారు. రెండోసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పట్టుబడటంతో కోర్టులో హాజరు పరిచారు.

వంటావార్పు

పోషకాల్లో గుడ్డు..
జొన్నలడ్డు


రాజేశ్వరి


తయారైన జొన్నలడ్డూలు

- తెల్ల, పచ్చజొన్నలతో తయారీ
- రొట్టె ఇష్టంలేని వారికి వెరైటీ ఆహారం..
- షుగర్, బీపీ పేషంట్లకు ప్రత్యేకం

పాలమూరు : చిన్నపిల్లలు, పెద్దలు ప్రతిరోజు తీసుకునే ఆహారానికి భిన్నంగా ఏమైనా చిరుతిళ్లు తిందామని ఆలోచించడం సహజం.. అయితే వాటి వల్ల ఆరోగ్యానికి ఎంతోకొంత నష్టం జరుగుతోంది.. ఇలాంటి వాటిని నివారించడానికి బయట చిరుతిళ్లు తిందామనే ఆలోచనే రాకూడదని జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌కు చెందిన కొటాల రాజేశ్వరి ఆలోచించింది.. తన కుటుంబ సభ్యులకు ఏరోజు కారోజు ప్రత్యేకమైన వంటకాన్ని చేసి స్నాక్స్ రూపంలో ఇవ్వడం అలవాటు చేసింది.. పాతకాలపు వ్యక్తులకు వీటిని చూపిస్తే మా కాలంలో ఇలాంటివే తినేవాళ్లమని చెబుతున్నారు.. ఆడుతూ పాడుతూ తక్కువ సమయంలో అధిక పోషకాలు అందించేలా వంట చేయడం రాజేశ్వరి ప్రత్యేకత.. తెల్ల, పచ్చజొన్నలతో లడ్డూలు చేసి ఇవ్వడంతో అందరూ లొట్టలేసుకుని తింటున్నారని ఆమె చెబుతోంది..

తయారీ విధానం..

తెల్ల/పచ్చ జొన్నలను బాణాలిలో దోరగా వేయించి ఆరిన తరువాత మిక్సీలో మెత్తగా వేసుకోవాలి. బెల్లం మెత్తగా తురుముకొని ఇలాచీని పౌడర్ మాదిరి చేసుకోవాలి. ఆ తర్వాత నెయ్యిని వేడిచేసి అందులో డ్రైఫ్రూట్స్(పిస్త, కాజు, బాదం, ఎండుద్రాక్ష, పల్లీలు), ఇలాచీ పౌడర్, జొన్నపిండి, బెల్లం తరుము వేసి కలపాలి. ఆ మిశ్రమాన్ని లడ్డూల మాదిరి చేసుకుంటే 'జొన్నలడ్డు' సిద్ధమవుతుంది.

ఉపయోగాలు..

జొన్నలు తేలికగా జీర్ణమవడంతో జీర్ణప్రక్రియ క్రమబద్ధంగా ఉంటుంది. పచ్చజొన్నలు షుగర్ పేషెంట్లకు దివ్య ఔషధం. జొన్నల్లోని నియాసిస్ శరీరంలో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తుంది. వీటిలోని ఫైటోన్యూట్రియంట్లు గుండె జబ్బుల్ని దూరంగా ఉంచుతాయి. రొమ్ము క్యాన్సర్ అదుపులో ఉంటుందని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే బెల్లంలో క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. చక్కెరకు బదులుగా ప్రతిరోజు బెల్లం తినడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.



కావాల్సిన పథార్థాలు..

జొన్నలు	ఒక కప్పు
బెల్లం	ఒక కప్పు
నెయ్యి	వంద గ్రాములు
ఇలాచి	ఆరు
డ్రైఫ్రూట్స్/పల్లీలు	తగినన్ని

గత ప్రభుత్వాల పేరుతో ఇంకెన్నాళ్లు పబ్బం..

- మంత్రి లక్ష్మారెడ్డికి సిగ్గు గురించి మాట్లాడటానికి సిగ్గుండాలి
- కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

రాజేంద్రనగర్ : గత ప్రభుత్వాల పేరుతో ఇంకా ఎన్నాళ్లు పబ్బం గడపుతారని, సిగ్గు గురించి మాట్లాడటానికి మంత్రి లక్ష్మారెడ్డికి సిగ్గుండాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వినోద్‌కుమార్ అన్నారు. తెలంగాణ కేబినెట్‌లో ఒక్క మహిళను కూడా మంత్రిగా నియమించలేని మీకు గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణను విమర్శించే హక్కు లేదన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల్లో పని చేసిన వారే ఇప్పుడు మీ కేబినెట్ చుట్టూ ఉన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. మంత్రి లక్ష్మారెడ్డి ఎప్పటి నుంచి రాజకీయాలు చేస్తున్నారని, డీకే అరుణ కుటుంబం కొన్ని దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ఉందన్నారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మీ నియోజకవర్గంలో అనుమతులు లేని ఫాక్టరీలు ఎన్నో ఉన్నాయని, ముందు వాటి సంగతి చూడు అని హితవు పలికారు. మెడికల్ కళాశాలను మేమే సాధించామని సంకలు గుద్దుకుంటున్న నాయకులు ఆ కళాశాల కోసం కాంగ్రెస్ ఎన్నో ప్రయత్నాలు చేసిందని, అనుమతులు మాత్రమే మీ ప్రభుత్వంలో వచ్చాయన్నారు. గత ప్రభుత్వాలను విమర్శించడం మాని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, బ్రహ్మయ్య ఉన్నారు.

'జూలై 1 నుంచి అనుమతి పొందిన పనులకు జీఎస్టీ'

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : గత నెల 1నుంచి అనుమతులు పొందిన పంచాయతీరాజ్ పనులకు జీఎస్టీ అమలవుతుందని ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అధికారులతో పంచాయతీరాజ్‌లో మంజూరైన పనులు, పెండింగ్, పూర్తైన వాటిపై సమీక్షించారు. జూన్ 31లోపు అనుమతులు పొందిన పనులకు జీఎస్టీ వర్తించదని, పూర్తి చేసిన పనులకు వెంటనే బిల్లులను చెల్లించాలని ఆదేశించారు. జూలై 1 నుంచి అనుమతులు పొందిన పంచాయతీరాజ్ పనులకు జీఎస్టీ వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ రఘు, డీఈ అశోక్, ఏఈలు తదితరులున్నారు.

నూతన కలెక్టరేట్ నిర్మాణాలకు.. భూసేకరణ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్


వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా అధికారులు

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : కలెక్టరేట్‌ల నూతన భవన నిర్మాణం కోసం అనుకూలమైన స్థలాన్ని సేకరించాలని, ఈ ప్రక్రియ వేగవంతం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. ఆయన గురువారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్థల సేకరణపై సమీక్షించారు. స్థల సేకరణ ఎప్పటిలోగా పూర్తిచేసి పంపిస్తారని జిల్లాల వారిగా అడిగి తెలుసుకున్నారు. సేకరణ పూర్తయితే అందుకు సంబంధించి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం నూతన భవనాల నిర్మాణాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసిందని, భూసేకరణ పూర్తయితే నిర్మాణాలు ప్రారంభించడానికి మార్గం సుగమనం అవుతుందని తెలిపారు. పాలమూరు కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం పాలకొండలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి, ఎకరాల అసైన్డ్ భూమి, పట్ట భూమి నాలుగు ఎకరాలు కొనుగోలు చేసినట్లు అయితే కలెక్టరేట్ భవన నిర్మాణానికి అనువుగా ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల అందుకు కమిటీ సభ్యులు కూడా స్థల పరిశీలన చేశారన్నారు. దివిటిపల్లి, ఈనాడు కార్యాలయం ఎదురుగా ప్రాంతాల్లోనూ స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శివకుమార్‌నాయుడు, ఇన్‌చార్జి ఆర్డీఓ కె.వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఏఈ విష్ణుముకుంద్, డీఈ ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులకు ఈపీఎఫ్ వర్తింపజేయాలి'

పాలమూరు : స్పెషల్ స్పేర్ పార్ట్స్ మెకానికల్(ఎస్‌పీఎం) కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక విద్యుత్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 17 ఎస్‌పీఎంల్లో పని చేసే కార్మికులు ధర్నాలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారన్నారు. చాలా ఏళ్ల నుంచి విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికులను అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘీభావంగా పలు యూనియన్ల నాయకులు బి.శంకర్, అంబదాసు రాంచందర్‌నాయక్, స్వామి, విజయభాస్కర్, కె.శ్రీనివాస్, కృష్ణ, ఆనంద్, జగదీష్, జె.రమేశ్, జాఫర్, రజనీ, షాహెద్‌అలీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఈ కె.రాముడుకు వినతిపత్రం అందజేశారు.

ముగ్గురు ఎంవీఐ, ఏఎంవీఐల బదిలీ

రాజేంద్రనగర్ : జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెకర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెకర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రవాణ శాఖ కమిషనర్ సునిల్‌శర్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు కూడా ప్రస్తుతం మాగనూర్ మండలంలోని కృష్ణ చెక్‌పోస్ట్‌లో పనిచేస్తున్నారు. వీరందరికి ఇతర జిల్లాలో తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. ఎంవీఐ డి.రమేశ్ బాబును ఓడీ బేసిస్ కరీంనగర్‌కు, ఏఎంవీఐలు బీఆర్‌కె సత్యమూర్తి, వి.చందరశేఖర్‌లను ఓడి బేసిస్ నిజాంబాద్‌లకు బదిలీ చేశారు.

'లిటిల్ రోజ్'లో నులిపురుగుల మాత్రల పంపిణీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : పట్టణంలోని లిటిల్‌రోజ్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలిచ్చారు.

'మొక్కలు లేకపోతే మానవ మనుగడ లేదు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : మొక్కలు లేకపోతే జీవన మనుగడ లేదని బీసీ మేదావుల సంఘం అధ్యక్షుడు పాండురంగం అన్నారు. గురువారం పట్టణంలో పలు చోట్ల హరితహారం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శ్యాంప్రసాద్, కిరణ్మయి, శేఖర్, దేవేందర్, రుక్మిణి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రాజేంద్రనగర్ : పట్టణంలోని 29వ వార్డులో రూ.29 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ నిధులతో వార్డులో మురికి కాలువలు, సీసీరోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అన్ని వార్డుల్లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందుకు ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్, కౌన్సిలర్ కృష్ణ, ఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మహత్యలకు నిలయంగా కార్పొరేట్ కళాశాలలు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ఆత్మహత్యలకు నిలయంగా కార్పొరేట్ కళాశాలలు మారాయని టీవీవీ జిల్లా కార్యదర్శి యాదగిరి అన్నారు. గురువారం స్థానికంగా ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు కార్పొరేట్ కళాశాలల్లో ఇప్పటివరకు దాదాపు 30 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆ కళాశాలల నుంచి డబ్బులు తీసుకున్న పాలకవర్గాలు బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సమావేశంలో టీవీవీ సభ్యులు తదితరులున్నారు.

రాఘవేంద్రస్వామికి ఎమ్మెల్యే పూజలు

మహబూబ్‌నగర్ టౌన్ : పట్టణంలోని రాఘవేంద్రస్వామి 346 ఆరాధన మహోత్సవానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి స్వామి రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కొరమోని వెంకటయ్య, కౌన్సిలర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నర క్వింటాళ్ల బియ్యం పట్టివేత

రాజేంద్రనగర్ : అక్రమంగా తరలిస్తున్న నాలుగున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం పట్టుకున్నారు. పట్టణంలోని మోతీనగర్‌కు చెందిన వ్యక్తి బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా రాజేంద్రనగర్ వద్ద పట్టుకొని సీజ్ చేశారు.

వాయిదా పడిన మండల సమావేశం

దామరగిద్ద: దామరగిద్ద మండల సర్వసభ్య సమా వేశం గురువారం మండల పరిషత్ లో జరగాల్సి ఉండగా ప్రజా ప్రతి నిధుల కోరం లేక పోవడంతో వాయిదా పడింది. మొత్తం 17 మంది ఎంపీటీసీలు, ఒక ఆప్షన్ సభ్యుడికి గాను ఆరు మంది మాత్రమే సమావేశానికి హాజరు కావడంతో వాయిదా వేశారు.

కళాశాలలను మూసివేయాలి

నారాయణపేటటౌన్: అనుమతులు లేని కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అందుకు నిరసిస్తూ ఏబీవీపీ పట్ట ణంలోని కళాశాలలను బంద్ నిర్వహి ంచారు. భాగ్ కన్వీనర్ ఆంజనే యులు మాట్లాడుతూ అనుమతులు లేని కళాశాలలను మూసి వేయాలని డిమాండ్ చేశారు.

భూమిపూజ

ధన్వాడ: మిషన్ భగీరథ పథకంలో ధన్వాడ గ్రామంలో నిర్మి ంచ తలపెట్టిన పైపులైను నిర్మాణం పనులకు గురువారం మం డల పరిషత్ కార్యాలయ సమీపంలో ఎంపీపీ శశికళ భూమిపూజ నిర్వహించారు. మేఘా కంపెనీ సారథ్యంలో ధన్వాడలోని వివిధ కాలనీలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు పైపులైను నిర్మా ణం పనులకు శ్రీకారం చుట్టారు.

గుడుంబా తయారీకి స్వస్తి చెప్పాలి

ధన్వాడ: గుడుంబా తయారీకి వ్యాపారులు స్వస్తి చెప్పాలని లేదంటే వారిపై ప్రభుత్వం పీడీ యాక్ట్‌ను నమోదుచేసి జైలుకు పంపిస్తుందని ధన్వాడ ఎంపీపీ శశికళ హెచ్చరించారు. గురు వారం ఆమె మండలంలోని కొండాపూర్ గ్రామంలో గుడుంబా వ్యా పారానికి స్వస్తిచెప్పి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2లక్షలతో చెప్పుల దబ్బాను ఏర్పాటుచేసుకున్న హరిజన్ చెన్నప్ప చెప్పుల దబ్బాను ఆమె ప్రారంభించి మాట్లాడారు.

బీసీ బాలికల హాస్టల్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

నారాయణపేటటౌన్: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందున్న బీసీ బాలికల హాస్టల్‌ను గురువారం సబ్ కలెక్టర్ కృష్ణా దిత్య ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. హాస్టల్ భవనం శిథిలా వస్థ కు చేరడంతో ఆ భవనాన్ని నిశితంగా పరిశీలించారు. ఎక్కడైనా మ రమ్మత్తులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకవస్తే మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

నారాయణపేటరూరల్: విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణా లు కలిగి ఉండాలని యూనిసెఫ్ పీడీఓ అశోక్ అన్నారు. గురు వారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో యూ నిసెఫ్, హెల్ప్ ఎన్జీఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండ్రోజుల శిక్షణను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.

అక్రమ లే ఔట్‌లను తొలగించాలి

మరికల్: మండల కేంద్రమైన మరికల్‌లోని సబ్ స్టేషన్ పక్క నున్న తొమ్మిది ఎకరాల స్థలంలో అక్రమంగా వెలుస్తున్న వెంచర్లను ఎత్తివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గు రువారం సా నికంగా విలేకరులతో గ్రామస్థులు మాట్లాడారు. ప్రభు త్వం, అధికా రులు అక్రమ వెంచర్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ

నారాయణపేటటౌన్: పట్టణంలోని బీసీ కాలనీలో అర్బన్ హెల్త్‌సెంటర్‌లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని డిప్యూ టీ డీఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మీ ప్రారంభించి మాట్లాడారు. నులి పు రుగుల నివారణ నిర్మూలన, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రతపై అవగాహన కల్పించారు.

దామరగిద్ద: నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దామరగిద్ద కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని డీ ఎంహెచ్ఓ డా.సౌభాగ్యలక్ష్మి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నులి పురుగుల మాత్రలను పంపిణీ చేశారు.

భార్యను వేధించిన కేసులో భర్తకు జైలు శిక్ష

ధన్వాడ: మండలంలోని గోటూర్ గ్రామంలో భార్యను వేధించిన కేసులో భర్తకు నారాయణ పేట మున్సిఫ్ కోర్టుజడ్జీ సాయికుమార్ గురువారం ఆరునెలల జైలుశిక్ష, వెయ్యి జరిమాన విధిస్తు తీర్పుచెప్పారని ధన్వాడ ఎస్ఐ జానకి రాంరెడ్డి గురువారం ప్రకటన లో తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు అదే గ్రామానికి చెందిన కుర్వ రాజు భార్య సావిత్రి 2010లో తన భర్తను వేధిస్తున్నాడని పేట కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో వాద ప్రతివాదులు విన్న జడ్జీ గురువారం ఐదు మంది సాక్షులను విచారించారని వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా భార్యను వేధించడం నిజమే అని భా వించిన న్యాయమూర్తి రాజుకు ఆరు నెలల జైలు శిక్ష, వెయ్యి జరిమాన విధించారన్నారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

నారాయణపేటరూరల్: వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులకు వ్యవసాయం కలిసి రావాలని కోరుతూ బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామంలోని వాల్మీకి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేత్ర పర్వంగా శ్రీ రాఘవేంద్రుడి మహా రథోత్సవం

నారాయణపేటటౌన్: కలియుగ కల్పతరువు శ్రీ రాఘవేంద్ర స్వామి 346వ ఆరాధన ఉత్సవాల సం దర్భ ంగా స్వామివారికి గురువారం అత్య ంత వైభవపేతంగా మహారథోత్సవం,కనకాభిషేకం నిర్వహించారు. కార్య క్రమం లో భాగంగా స్వామి వారికి సుప్రభాత సేవ, శ్రావణ మాస విశేష పుష్ప అలంకరణ, నిర్మాల్యం, అష్టోత్తర సేవ, పంచామృత అభిషేకం, మహా అలంకరణ, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, ప్రసాద వితరణ తదితర కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఉత్తరారాధనను పురస్కరించు కొని ప్రహ్లాద రాజుల ఉత్సవ విగ్రహానికి దాస సాహిత్య భక్తి గీతాలాపన మధ్య పల్లకిసేవ మహారథోత్సవం విజ్బం బనగా నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలతో ఉత్సవ విగ్రహానికి విశేష కనకాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుప్రేమ చారీ జోషి మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి కలియుగంలో కల్పవృక్ష కామ ధేను వుగా ఆరాధించే భక్తులను అనుగ్రహిస్తున్నాడని కొనియా డారు. 102 సంవత్సరాలుగా కోరిన వారికి కొంగు బం గారంగా స్వామి అనుగ్రహిస్తున్నాడని కొనియాడారు. ఇట్టి ఉత్సవాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, విండో అధ్యక్షుడు సత్యనారాయణ, టీఆర్ఎస్ నాయకులు సరాఫ్ నాగరాజు, ఆలేనూర్ వినోద్, బీజేపీ నాయకులు ప్రభాకర్ వర్దన్, బోయ లక్ష్మణ్ తదితరులు స్వామివారి సేవలో పాల్గొని ఆశ్వీరచనం పొందారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారీ, డా.నారాయణరావ్, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు భీంసేన్ రావ్, శాంతానంద్ పురోహి త్, శ్రీధర్‌రావ్, సీతారామారావ్, శ్రీనివాస్‌రావ్, శేషు, ప్రకాష్, వెంకటేష్, భీంసేన్ రావ్ జోషి, హన్మేష్, విజ యచారీ, వెంకుశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ రాఘవేంద్ర స్వామి

బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో

దామరగిద్ద: విద్యార్థుల సౌకర్యార్థం సమయాను కూ లంగా బస్సును నడపాలని కోరుతూ గురువారం మండ లంలోని బాపన్ పల్లి గ్రామ ప్రధాన రహదారిపై విద్యా ర్థులు రాస్తారోకో చేశారు. విషయం తెలుసు కున్న పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటుకు కృషి చేస్తా మని హామీ నివ్వ డంతో రాస్తారోకోను విరమించారు.

రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి

ధన్వాడ: మండలంలోని పాతపల్లికి చెందిన గొర్రెల కాపరి కుర్వ చిన్నరాములు (35) మెదక్ జిల్లా రామా య ణం పేటలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మి కంగా మృతిచెందడడంతో పాతపల్లిలో విషాద ఛాయలు అల ము కున్నాయి. గ్రామస్థుల కథనం మేరకు చిన్న రాములు గొర్రెలను మేపేందుకు రామాయణం పేటకు వెళ్లాడు. బు . దవారం సాయంత్రం వంట సరుకు కోసం పట్టణంలోకి వెళ్లి సరుకులు తీసుకు వస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో ఆయన అక్క డికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఆశమ్మతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వెంకటేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

దామరగిద్ద: పాతపెన్షన్ విధానం పునరుద్ధరించి కొత్తపెన్షన్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ గురు వారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉ పాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయడం తగద న్నారు.

తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా చేపట్టాలి

మరికల్: తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికా రికంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల బీజేపీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఘనసన్మానం

నారాయణపేటటౌన్: పేట మున్సిపల్ కమీషనర్‌గా సురేష్ నూతనంగా గురువారం పదవి బాధ్యతలు చేపట్టి నందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్, కౌన్సిలర్లు కె.జ్యోతి, రమేష్, నాయకుడు శశికాంత్ చామకూర, బాలకిషన్ లు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.

తరగతుల బహిష్కరణ

దామరగిద్ద: విద్యారంగ సమస్యలపై మహబూబ్ నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తు గురువారం మం డల ఏబీవీపీ నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను బహిష్కరించి మాట్లాడారు.

ధన్వాడ: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మహబూబ్‌నగర్‌లో కలెక్టరే ట్ ముందు ధర్నా చేసిన ఏబీవీపీ నాయకులపై పోలీ సులు కేసులు బనాయించి లాఠీ చార్జీతో పాటు అరెస్టు చేయడాన్ని నిరసిస్తు గురువారం స్థానికంగా ప్రభుత్వ మాడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. కార్యక్రమంలో సతీష్ గౌడ్, అనిల్, రవి, లచ్చన్న, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: ఏబీవీపీ నాయకులపై పోలీసులు దౌర్జన్యంగా భౌతిక దాడులు చేయడాన్ని నిరసిస్తు గురు వారం మరికల్ ఇందిర గాంధీ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టి బొమ్మను ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మండల ఏబీవీపీ కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విద్యా ర్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్‌కు సంబం ధించి 1700 కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దామరగిద్ద: నిరుపేదల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రతంగ్ పాండురెడ్డి కార్యకర్తలను కోరారు. గురువారం మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో బీజేపీ మండల కార్యకర్తల సమా వేశం గ్రామ బీజేపీ అధ్యక్షుడు మోహన్ రాజ్, మండల అధ్యక్షుడు సత్య నారాయణల ఆధ్వర్యంలో జరి గింది. కాగా గ్రామానికి చెం దిన వార్డు సభ్యులు బంటు తిమ్మ ప్ప, కుర్వ నాగప్ప, బోయిని చంద్రమ్మల ఆధ్వ ర్యంలో మరో పది మంది కా ర్యకర్తలు బీజేపీ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను వేసి ఆయన పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్ చార్జీ సత్యనారాయణ, ప్రభాకర్ వర్దన్, సిద్రామప్ప, అశోక్, ఈరప్ప, శీను, బాల్‌రాజ్, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

నులిపురుగులను నివారిద్దాం

నారాయణపేటరూరల్: అల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నివారిద్దామ ని హెల్త్ సూపర్‌వైజర్ గోవిందరాజులు అ న్నారు. జాజాపూర్, బోయిన్‌పల్లి తండా తదితర ప్రాథమిక పాఠశాలల్లో నులిపురు గుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఏఎన్ఎం లక్ష్మీదేవమ్మ, హెచ్ ఎంలు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల మాత్రల పంపిణీ

మరికల్: మండల కేంద్రమైన మ రికల్ లో గురువారం ప్రాథమిక ఉర్దూ, తెలుగు మీడియం హరిజన్ వాడ ప్రాథమిక పా ఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ హరినాథ్ నులి పురుగుల మాత్రలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.వీటిని పాఠశాల, అం గన్ వాడీ కేంద్రాలలో ఉచితంగా అందిస్తామ న్నారు.వైద్యసిబ్బంది ఆయూబ్‌ఖాన్ , అశన్న, ఏఎన్ ఎం, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ధన్వాడ: జాతీయ నులి పురుగుల నివా రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండ లంలోని వివిధ పాఠశాలల్లో, అంగన్ వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు గురువారం అల్బెండజోల్ మాత్రలను వైద్యఅధికారి బాలాజీరావ్ పంపిణీ చేశారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..


టమాట	40	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.29,600
కిలో వెండి	రూ.39,500



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు



మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లాలో రుణ ప్రణాళిక ప్రకారం రైతులకు ఈ వానాకాలం సీజన్ లో రూ.1,399 కోట్ల పంట రుణాలు, మరో రూ.248 కోట్ల దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాల్సి ఉంది. మొత్తం రూ.1,647 కోట్లు అందించాలి. రైతులు పంటలు సాగు చేసే సమయంలో అయ్యే ఖర్చుల నిమిత్తం ఈ రుణాలను వినియోగించు కుంటారు. జిల్లాలో వర్షాభావ పంటలైన కంది, మొక్కజొన్న, పత్తి, జొన్న తదితర పంటలను రైతులు జూన్ నుంచే సాగు మొదలుపెడతారు.

పంట రుణాలిచ్చే బ్యాంకులు కూడా ఇదే సమయంలో రుణాలిచ్చే ప్రక్రియ మొదలు పెడితే ఆ డబ్బులు రైతులకు సకాలంలో ఉప యోగపడతాయి. అయితే జిల్లాలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ప్రక్రియ కొనసాగుతోంది. రుణమాఫీ చివరి విడత నగదు జమ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న బ్యాంకులు, ఆ మొత్తానికి సరిసమానమైన మొత్తమే రైతులకు అందిస్తున్నారు. ఈ సర్దుబాటుకు కూడా రైతులు రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. కొత్త రుణాలు తీసుకోవాల నుకునే రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రుణమాఫీ ఖాతాల ప్రక్రియ పూర్త య్యాకే కొత్త రుణాలు ఇస్తామని బ్యాంకర్లు నేరుగా చెబుతున్న సంఘటనలు జిల్లా లోని పలుచోట్ల నెలకొంటున్నాయి. సీజ న్ ప్రారంభమై ఇప్పటికే రెండున్నర నెలలు పూర్తవడం, మెట్ట పంటల సాగు దాదాపు పూర్తికావడం జరిగినా బ్యాంకుల్లో పంట రుణాలు మాత్రం ఆస్థాయిలో ఇవ్వలేకపో యారు. ఇప్పటి వరకు కేవలం రూ.565 కోట్ల రుణాలు మాత్రమే రైతుల దరిచేరాయి. సీజన్ ముగియడానికి ఇంకా నెలన్నర రోజులే సమయం ఉంది. ఈ గడువులోగా మిగిలిన మొత్తాన్ని రైతులకువ్వాల్సి ఉంది.

- సకాలంలో అందని బ్యాంకు రుణాలు
- గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న వైనం
- రూ.3 నుంచి రూ.5 వరకు మిత్తీకి అప్పులు
- విత్తనాలు వేసే సమయంలోనే రుణాలివ్వాలని డిమాండ్
- ఆర్‌బీఐ నిబంధనల మేరకు ఇస్తున్నాం : లీడ్ బ్యాంక్ మేనేజర్

అన్నదాత మెడపై మిత్తి కత్తి





ప్రైవేట్ మిత్తి వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

ఒకవైపు సీజన్ తరుముకురావడం, మరోవైపు పంటలు వేసేందుకు చేతిలో చిల్లిగవ్వలేకపోవడం, ఇంకోవైపు బ్యాంకుల్లో రుణం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో జిల్లాలో రైతాంగం పెట్టుబడుల కోసం ప్రైవేట్ మిత్తి వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద నెలకు రూ.100కు రూ.3 నుంచి రూ.5 వరకు మిత్తీకి అప్పులు చేయాల్సి వచ్చింది. జిల్లాలోని ఏ ప్రాంత రైతులను కదిలించినా బ్యాంకుల్లో రుణం ఎప్పుడిస్తారో తెలి యకపోవడంతో, పైర్ల సాగు కోసం వ్యాపారుల వద్ద అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. బ్యాంకుల్లో రుణం ఎప్పు డొస్తే అప్పుడు ఆ డబ్బుని మిత్తీకి తెచ్చిన వ్యాపారులకు చెల్లిస్తామని చెబుతున్నారు. సీజన్ ఆరంభంలోనే బ్యాంకులు పంటరుణాలిస్తే మిత్తీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు.

విత్తనాలు వేసేటప్పుడే లోను వస్తే బాగుంటుంది



నాకు నాలుగెకరాల భూమి ఉంది. మొక్కజొన్న, కంది సాగు చేశాం. కో ఆపరేటివ్ బ్యాంకులో కొత్తరుణం ఇవ్వడం లేదు. రుణమాఫీ ఖాతా లే ఇంకా జమ చేస్తున్నామని చెబుతున్నారు. కొత్త రుణం కావాలంటే ఎప్పుడు వెళ్లినా వారం తర్వాత రమ్మంటున్నారు. దీంతో రోజూ బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇప్పటికే పెట్టుబడికోసం షావుకారివద్ద రూ.3 మిత్తీకి రూ.20 వేలు తెచ్చాం. బ్యాంకులో ఎప్పుడు లోన్ వస్తే అప్పుడు షావుకా రికి కడతాం. విత్తనాలు వేసేటప్పుడే బ్యాంకులు రుణాలిస్తే ఈ మిత్తీల బాధ తప్పుతుంది.

-హేమ్లానాయక్, చెన్నయ్యపల్లి తండా, గండీడ్ మండలం

రోజూ బ్యాంకు చుట్టు తిరుగుతున్నా



మేం రెండు ఎకరాల్లో కంది, జొన్న వేశాం. పంట రుణం కోసం వారం నుంచి బ్యాంకు వద్దకు వస్తున్నా. సంతకాలన్నీ తీసుకున్నారు. లోన్ ఇంకా ఇవ్వలేదు. సీరి యల్ రాలేదని చెబుతున్నారు. పైర్లు వేసి నెల రోజులు గడిచిపోయింది. పెట్టుబడి కోసం షావుకారి వద్ద మిత్తికి అప్పు చేశాం. ఇక్కడ లోన్ వస్తే ఆయనకు ఇస్తాం.

- భీమమ్మ, రంగారెడ్డిపల్లి, గండీడ్‌మండలం

ఆర్‌బీఐ నిబంధనల మేరకే రుణ ప్రక్రియ

జిల్లాలో పంట రుణాలు ప్రణాళిక ప్రకారం ఇస్తున్నాం. సకాలంలో ఇవ్వడం లేదనేది సరికాదు. ఇప్పటికే రుణ ప్రక్రియ పూర్తికావాలనే నిబంధన లేదు. వానాకాలం సీజన్ టార్గెట్‌ని జూన్ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఇస్తాం. సీజన్ పూర్తయ్యేలోగా టార్గెట్‌కు మించి రుణాలిస్తాం. ఎక్కడన్నా బ్రాంచిల్లో రైతులకు ఇబ్బందులు ఎదురయితే మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం. ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణం గానే జిల్లాలో రుణ ప్రక్రియ కొనసాగుతుంది.

- ప్రభాకర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్


- గతేడాది తక్కువ ఫలితాలకు కారకులపై వేటు
- మహబూబ్‌నగర్, నవాబుపేట ప్రత్యేక అధికారుల బదిలీ
- ఒక సబ్జెక్టు టీచర్ తొలగింపు.. ఆరుగురికి మెమోలు జారీ
- వంద శాతం ఫలితాలే లక్ష్యంగా చర్యలు
- ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్

కేజీబీవీల ప్రక్షాళన

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ప్రక్షాళన చేసే దిశగా చర్యలు ఊపందుకున్నాయి. గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన వీటిలో గత ఏడాది పదిలో ఆశించిన ఫలితాలు సాధించలేదు. అందుకు గల కారణాలను అన్వేషించి, బాధ్యులపై కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చర్యలు తీసుకున్నారు. దాంతో ఈ ఏడాది ఇప్పటి నుంచే లక్ష్యం దిశగా అడుగులు వేసేందుకు ప్రణాళిక రూపొందిం చుకున్నారు.

మహబూబ్‌నగర్, విద్యావిభాగం: జిల్లాలో 25 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలతో పాటు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ఉంది. కేజీబీవీల్లో పదో తరగతిలో రాష్ట్ర సగటు కంటే తక్కువ ఫలితాలొస్తే ప్రత్యేక అధికారులపైనా, సబ్జెక్టు టీచర్లపైనా చర్యలు తీసుకుం టామని కలెక్టర్ గతేడాది ముందే హెచ్చరించారు. వంద శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యానికి అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికను అమలు జరిపారు. కానీ కోస్గి, బాలానగర్, నవాబుపేట, మహబూబ్‌నగర్ కేజీబీవీల్లో నిర్ణీత లక్ష్యం కంటే తక్కువ ఫలితాలొచ్చాయి. అన్ని స్కూళ్లలో గణితంలో మార్కులు తగ్గాయి. మార్కులు తగ్గిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధిత టీచర్లతో వేసవిలో ప్రత్యేక శిక్షణా తరగతులు కూడా నిర్వహించారు. అయితే సప్లిమెంటరీ పరీక్షల్లో సైతం ఆశించిన ఫలితాలు రాకపోవడంతో సంబంధిత టీచర్లపై వేటు వేశారు. అదేవి ధంగా విద్యాలయాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటి కప్పుడు విద్యార్థుల పురోగతిని సమీక్షించడం, నాణ్యమైన మెనూ, ఉత్తమమైన బోధన అందేలా పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాల్సిన స్పెషల్ ఆఫీసర్లపైనా ప్రత్యేక దృష్టి సారించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటూ, ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోలేకపోయిన, తరచూ ఫిర్యాదులకు కారణమవుతున్న వారిపై కూడా ఈసారి బదిలీ వేటు వేశారు. మహబూబ్‌నగర్, నవాబుపేట ప్రత్యేక అధికారులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. జిల్లాలో ఒక సబ్జెక్టు టీచర్‌ని ఏకంగా విధుల నుంచి తొలగించగా, మరో ఆరుగురికి మెమోలు జారీ చేశారు. మొత్తంగా ఈ ప్రక్షాళన చర్యలతో కేజీబీవీల్లో అలజడి మొదలైంది. నిర్లక్ష్యంగా ఉంటే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవనే రీతిలో సంకేతాలుండడంతో ఈసారి ఎక్కడికక్కడ వందశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా బోధన సాగిస్తున్నారు.





వంద శాతం ఫలితాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక

కేజీబీవీల్లో ఈయేడాది ఎట్టిపరిస్థితుల్లో వంద శాతం ఫలితాలు సాధిస్తాం. అందుకనుగుణంగా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ అమలు జరుపుతున్నాం. ఏయే విద్యాలయాల్లో ఏమేం లోపాలున్నాయో ఇప్పటికే గుర్తించి, వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకున్నాం. సబ్జెక్టు టీచర్లు, ఎస్ఓలు పూర్తి బాధ్యతతో వ్యవహరించి, వంద శాతం ఫలితాలు సాధించే దిశగా పనిచేస్తున్నారు.

- సోమిరెడ్డి, డీఈఓ



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

పదాలు గుర్తించండి



L Y N Y L G H R T V Z
J U U K Q N Q T I P Z
C W V O W I H D N J R
K A O F A Y H J K H Z
X W P D Q L N U E Y O
W A W T A F J Y R V L
C U D K A H R T B N M
J D M O J I S Q E R D
S T E M A G N V L M D
H V W F V X E H L I W
M A G I C R T U O X M
A Q N K L D D U M O Q
O U N A P R E T E P K
V N N E O B K C M P G
L D A M H O X F E T E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

